# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, ఆగస్టు 10, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ

హైదరాబాద్: టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టు సభ్యుడు, పేసర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూబ్లీహిల్స్‌లో 600 చదరపు గజాల స్థలాన్ని కేటాయించింది. టీ20 ప్రపంచకప్ సాధించిన తర్వాత హైదరాబాద్ చేరుకున్న సిరాజ్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఆయనకు టీమ్ ఇండియా జెర్సీని కూడా బహూకరించాడు. సిరాజ్‌ను అభినందించిన సీఎం.. హైదరాబాద్‌లో ఇంటిస్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయిస్తూ జీవో జారీ చేసింది.






## నిజామాబాద్ మునిసిపాలిటీలో అవినీతి కొండ

**సూపరింటెండెంట్ ఇంట్లో ఏకంగా**
**రూ.3 కోట్ల నగదు లభ్యం**
**బ్యాంకులో మరో కోటి..**
**రూ.6 కోట్ల విలువైన ఆస్తులు సీజ్**
**ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ ఆదేశాలతో**
**నరేందర్ ఇంట్లో నోట్ల గుట్టలు చూసి ఆశ్చర్యపోయిన అధికారులు**

నిజామాబాద్/సుభాష్ నగర్, ఆగస్టు 9 : నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ దాసరి నరేందర్ ఇంట్లో ఏసీబీ అధికారులు దాదాపు రూ.3కోట్ల నగదు(2,93,81,000)ను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఆయన బ్యాంకు ఖాతాలో రూ.1.10కోట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు నరేందర్ ఇంట్లో ఉన్న 51తులాల బంగారం, 17 స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలను సీజ్ చేశారు. నరేందర్ ఆఫీసులో రూ.90వేలు దొరికాయి. అధికారులు సీజ్ చేసిన నగదు, బంగారం, ఆస్తి పత్రాల విలువరూ.6,07,81,000. ఒక సూపరింటెండెంట్ ఇంట్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడంతో అధికారులు ఆశ్చర్యపోయారు.

నోట్లను లెక్క పెట్టడానికి రెండు కౌంటింగ్ మిషన్లను ఉపయోగించారు. నిజామాబాద్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో ఇంత భారీ స్థాయిలో నగదు పట్టుబడటం ఇదే మొదటిసారని తెలిపారు.

- మిగతా 2వ పేజీలో



# తెలంగాణ ఫ్యూచర్ స్టేట్


## తెలంగాణకు ట్యాగ్‌లైన్ ఖరారు చేసిన ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్ పునర్నిర్మాణ ప్రాజెక్టులకు పర్యాయపదమిది
రండి.. అంతా కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం
అమెరికాలో ఏఐ రౌండ్ టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి పిలుపు
మీరు పెట్టే ప్రతి రూపాయికి మంచి ప్రతిఫలం ఉంటుందని భరోసా
అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో సమావేశం
హైదరాబాద్‌లో ఆమ్జెన్ రిసెర్చి సెంటర్.. 3000 మందికి కొలువులు
గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామన్న ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్
పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, ఆగస్టు 9 : తెలంగాణకు 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్‌లైన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేశారు. ఈ ఫ్యూచర్ స్టేట్ ప్రాజెక్టుల్లో భాగస్వామి అయ్యేందుకు ప్రముఖ టెక్ దిగ్గజం అడోబ్ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ప్రముఖ బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో ప్రారంభమయ్యే ఈ రిసెర్చి సెంటర్లో 3000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అలాగే.. కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే తదుపరి తరం గ్రీన్ డేటా సెంటర్‌ను త్వరలో హైదరాబాద్‌లో నిర్మించనున్నట్టు ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. తెలంగాణకు పెట్టుబడులు సమకూర్చేందుకు అమెరికాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వివిధ కంపెనీల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. డాలస్, క్యాలిఫోర్నియా తదితర పట్టణాల్లో పర్యటించి రాబోయే దశాబ్ద కాలంలో ఫ్యూచర్ స్టేట్‌గా నిలవనున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. క్యాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. బిజినెస్' రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో టెక్ యూనీకార్న్ సీఈవోలను ఉద్దేశించి మాట్లాడారు. "అమెరికాలో నేను గమనించింది ఏమిటంటే.. ప్రతి రాష్ట్రానికీఒక ప్రత్యేక లక్ష్యం ఉంది. దాన్ని సూచించే ఒక నినాదం (ట్యాగ్‌లైన్) ఉంది. న్యూయార్క్ స్టేట్‌కి 'అవుటాఫ్ మెనీ.. వన్'.. టెక్సస‌కు 'లోన్ స్టార్ స్టేట్'.. కాలిఫోర్నియాకు 'యురేకా' అనే నినాదాలున్నాయి. ఇవి నన్ను బాగా ఆకర్షించాయి. మన దేశంలో రాష్ట్రాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాల్లేవు. తెలంగాణకు కూడా ఇలాంటి ట్యాగ్‌లైన్ ఒకటి పెట్టుకోవాలని అనిపించింది. మా లక్ష్యానికి అనుగుణంగా ఇక నుంచి తెలంగాణకు అటువంటి లక్ష్య నినాదం పెట్టుకుందాం. ఇకపై రాష్ట్రాన్ని 'తెలంగాణ.. ఫ్యూచర్ స్టేట్' అని పిలుద్దాం" అని పిలుపునిచ్చారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులతో రాష్ట్రానికి ఈ నినాదం పర్యాయపదంగా నిలుస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్,

- మిగతా 2వ పేజీలో



# అదరగొట్టిన అమన్

## రెజ్లింగ్‌లో భారత్‌కు తొలి పతకం

పారిస్: భారత పురుష రెజ్లర్ అమన్ సెహ్రావత్ అదరగొట్టాడు. 57 కేజీల విభాగం కాంస్య పోరులో డారియన్ క్రజ్ (ప్యూర్టోరికా)పై 13-5 తేడాతో ఘన విజయం సాధించాడు. దీంతో ఈ ఒలింపిక్స్ (%ాశ్రీఎఎజూఅఎం%)లో భారత్ తరపున రెజ్లింగ్‌లో తొలి పతకాన్ని అమన్ సాధించాడు. ఈ గెలుపుతో ఇప్పటి వరకు భారత్ ఖాతాలో మొత్తం 6 ఒలింపిక్స్ మెడల్స్ చేరాయి. ఇందులో ఒక రజతం, ఐదు కాంస్యాలు ఉన్నాయి. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో 10-0తో మాజీ యూరోపియన్ ఛాంపియన్ వ్లాదిమిర్ ఎగోరోవ్ (ఉత్తర మెసెడోనియా), క్వార్టర్స్‌లో 12-0తో మాజీ ప్రపంచ ఛాంపియన్ జెలిమ్‌ఖాన్ (అల్బేనియా) నెగ్గిన అమన్.. సెమీస్‌లో అయిదో సీడ్ రీ హిగుచి (జపాన్) చేతిలో 0-10 తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. అయితే కాంస్య పోరులో మాత్రం సెహ్రావత్ దూకుడుగా ఆడాడు. ప్రత్యర్థికి అవకాశాలు ఇవ్వకుండా చాకచాక్యంగా వ్యవహరించాడు.

రెజ్లింగ్‌లో ఇంతవరకు ఒక్కపతకం లేకపోవడంతో భారత్ ఆశలన్నీ అమన్‌పైనే పెట్టుకుంది. దీంతో పతక పోరులో అతడు అద్వితీయంగా ఆడాడు. తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించిన 21 ఏళ్ల అమన్ కీలక సమయంలో పాయింట్లు సాధించాడు. తొలి పీరియడ్‌లో ప్రత్యర్థి డారియన్ క్రజ్ మూడు పాయింట్లు పొందగా, అమన్ 6 పాయింట్లతో ముందంజ వేశాడు. ఇక రెండో భాగంలో అమన్ ఏకంగా ఏడు పాయింట్లతో తిరుగులేని విజయం నమోదు చేశాడు. భారత్ తరపున ఒలింపిక్ మెడల్ అందుకున్న పిన్న వయస్కుడిగా అమన్ చరిత్రకెక్కాడు. ఒలింపిక్స్ చరిత్రలో రెజ్లింగ్‌లో భారత్‌కు ఇది ఎనిమిదో పతకం.

**అమన్‌కు అభినందనలు: ప్రధాని మోదీ**

కాంస్య పోరులో అమన్ విజయం సాధించడం పట్ల ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. అమన్ అంకితభావం, పట్టుదల స్పష్టంగా కనిపిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘనతను దేశమంతా సెలబ్రేట్ చేసుకుంటుందని పేర్కొన్నారు.



# కవితకు బెయిల్ వస్తుందని ఆశిస్తున్నాం: కేటీఆర్

## న్యాయవాదులతో సంప్రదింపుల కోసమే ఢిల్లీకి : కేటీఆర్

హైదరాబాద్: ఢిల్లీ మద్యం విధానం కేసులో జైలులో ఉన్న ఎమ్మెల్సీ, తన సోదరి కవితకు కూడా కొద్ది వారాల్లో బెయిల్ వస్తుందని ఆశిస్తున్నట్లు బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పేర్కొన్నా రు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ లభించిన నేప థ్యంలో ఈ కేసులో ఇతరులకు కూడా బెయిల్ వచ్చే అవకాశాలున్నాయన్నా రు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం తనను కలిసిన మీడియా ప్రతినిధుల తో కేటీఆర్ మాట్లాడుతూ, 'రాజకీయంగా కొట్లాడాల్సిన సందర్భంలో ఈ తరహా కేసులు తప్పవని అనుకుంటున్నాం. 11వేల మంది ఉండాల్సిన జైలు లో 30 వేల మంది ఉన్నారు. జైలులో కవిత ఇబ్బందులు పడుతున్నారు. ఆమెతోపాటు మరో ఇద్దరు ఖైదీలు కూడా ఉన్నారు. కవిత 11 కిలోల మేర బరువు కోల్పోయింది. బీపీ వచ్చి రోజుకు రెండు మాత్రలు వేసుకుంటోంది'అని అన్నారు. న్యాయవాదులతో సంప్రదింపుల కోసమే..: 'న్యాయవాదులతో సంప్ర దింపుల కోసం ఢిల్లీ వెళితే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ బురద చల్లు తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ఢిల్లీలో మూడు కేసులపై సుప్రీంకోర్టులో కొట్లాడుతోంది. అందులో ఒకటి ఎమ్మెల్సీ కవితది కాగా మరొకటి పార్టీ మా రిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించినది. గవ ర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా నామినేట్ అయిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్య నారాయణకు సంబంధించిన కేసు కూడా ఉంది'అని కేటీఆర్ అన్నారు. కాగా, 15 రోజులకు ముందు సోదరుడు ఏర్పాటు చేసిన కంపెనీతో ఒప్పందం చేసుకునేందుకు సీఎం రేవంత్ అమెరికాకు వెళ్లాల్సిన అవసరం లేదని ఆయన విమర్శించారు.

సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్.. సోమవారం విచారణ

హైదరాబాద్: భారాస ఎమ్మెల్సీ కవిత సుప్రీకోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం విధానానికి సంబంధించి ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్లను తిరస్కరిస్తూ జులై 1న దిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జాబితాలో కవిత పిటిషన్ లిస్ట్ అయింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. గత ఐదు నెలలుగా కవిత తిహాడ్ జైలులోనే ఉన్న విషయం తెలిసిందే.


# సిసోడియాకు బెయిల్

**17నెలల తర్వాత ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎంకు ఊరట**
**విచారణ లేకుండా ఎంత కాలం జైల్లో ఉంచుతారు?**
**ఆయన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే**
**బెయిల్ నిబంధన.. జైలు మినహాయింపు: సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ, ఆగస్టు 9: మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు ఎట్టకేలకు బెయిలు లభించింది. 17 నెలలుగా తిహాడ్ జైల్లో ఉన్న ఆయనకు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిలు మంజూరు చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. విచారణ ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియని పరిస్థితుల్లో సిసోడియాను శాశ్వతంగా జైల్లో ఉంచలేమని, ఇది ఆయన ప్రాథమిక హక్కులకు భంగకరమని స్పష్టం చేసింది. జైల్లో పెట్టడం కంటే బెయిల్ ఇవ్వడం కనీస న్యాయసూత్రం అని పేర్కొంది.

బెయిల్ ఇవ్వకుండా నెలల తరబడి సాగదీయడం శిక్షగా పరిణమించకూడదంటూ దిగువ కోర్టు, హైకోర్టులను సుప్రీం ధర్మాసనం మందలించింది. బెయిల్ అనేది నిబంధన, జైలు అనేది మినహాయింపు కావాలని జస్టిస్ గవాయ్ అన్నారు. ఈ కేసులో దాదాపు 493 మందిని సాక్షులుగా పేర్కొన్నారని, సమీప భవిష్యత్తులో సిసోడియాపై విచారణ పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.

సిసోడియాపై దర్యాప్తు ఎప్పుడు పూర్తవుతుందని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజును ప్రశ్నించగా.. కేసులో చార్జిషీటు దాఖలైన నెల రోజుల్లో విచారణ ప్రారంభమవుతుందని చెప్పారు. కేసు విచారణలో జాప్యానికి నిందితులే కారణమని, వారిని విడుదల చేస్తే సాక్ష్యాలను తారుమారు చేస్తారని తెలిపారు. అయితే సాక్ష్యాలన్నీ డాక్యుమెంట్లలోనే ఉన్నప్పుడు, వాటిని ఎలా తారుమారు చేస్తారని ధర్మాసనం ప్రశ్నించింది.





# ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యం: సీతక్క

బంజారాహిల్స్: ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనాభివృద్ధికి రూ.17 వేల కోట్లకు పైగా నిధులను కేటాయించామని మంత్రి సీతక్క వివరించారు. అటవీ హక్కుల చట్టాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం, గిరిజన సంక్షేమశాఖ సంయుక్త నిర్వహణలో 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం- 2024' వేడుకలను శుక్రవారం బంజారాహిల్స్‌లోని కుమురంభీం ఆదివాసీ భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ...ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయ ఆహారాన్నే ఇప్పుడు నగరాల్లో కోటీశ్వరులు

- మిగతా 2వ పేజీలో




# సీపీగెట్‌లో 61,246 మంది పాస్

**ఉత్తీర్ణుల్లో 66 శాతం మంది అమ్మాయిలే**

**12 నుంచి తొలి విడత కౌన్సెలింగ్**

హైదరాబాద్: రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల పరిధిలో సంప్రదాయ పీజీ కోర్సులైన ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ తదితర సీట్ల భర్తీకి నిర్వహించిన ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష(సీపీగెట్)లో 94.57 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 64,765 మంది పరీక్షలు రాయగా.. 61,246 మంది కనీస మార్కులు సాధించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్కే మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్, ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య లక్ష్మీనారాయణ, కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి తదితరులు శుక్రవారం ఫలితాలను విడుదల చేశారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 10 ఆగస్టు 2024

# తెలంగాణ ఫ్యూచర్ స్టేట్

- మొదటిపేజీ తరువాయి

నెట్ జీరో సిటీ వంటి లక్ష్యాలు తమ ముందు ఉన్నాయన్నారు. అందుకే యూనీకార్న్ ప్రతినిధులంతా తెలంగాణకు రావాలని ఆహ్వానం పలికారు. "మా రాష్ట్రానికి రండి. మీ భవిష్యత్తును ఆవిష్కరించుకోండి. అందరం కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు. అలాగే, తన పర్యటనలో భాగంగా అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు తదితర ప్రణాళికల్లో భాగస్వామి కా వాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.



### మీకు మంచి ప్రతిఫలం

అమెరికాలో ఐటీ కంపెనీలు నడుపుతున్న వాళ్లు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని, హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి డాల్‌సలో ఐటీ సర్వీస్ అలయన్స్ మీట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. "మీరు పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్తులో మంచి పెట్టుబడిగా మారుతుంది. ఎన్నో ఏళ్లు కష్టపడి చరిత్రాత్మక హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనమంతా కలిసి ప్రపంచ స్థాయిలో నాలుగో సిటీని తయారు చేసుకుందాం" అని పిలుపునిచ్చారు. అయితే.. అమెరికాలోని అన్ని ప్రతిష్ఠాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా ఐటీ సర్వీసెస్ అలయన్స్ ఈ ఏడాది చివర్లో తమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు.

### హైదరాబాద్‌లో ఆమ్జెన్ రిసెర్చ్ సెంటర్

అమెరికాలోని అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ త్వరలో హైదరాబాద్‌లో కొత్తగా రిసెర్చ్ అండ్ డెవల్‌పమెంట్ విభాగాన్ని ప్రారంభించనుంది. హైటెక్ సిటీలో దీనిని ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఆమ్జెన్ ఆర్ అండ్ డీ కేంద్రంలో కంపెనీ ఎండీ డేవిడ్ రీస్, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సోమ్ చటోపాధ్యాయ సమావేశమై ఈ నిర్ణయం ప్రకటించారు. ఈ ఏడాది చివరి త్రైమాసికం నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తామని చెప్పారు. రేవంత్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆమ్జెన్ తమ ఆర్అండ్‌డి కేంద్రంగా హైదరాబాద్‌ను ఎంచుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. బయో టెక్నాలజీ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యం మరింత ఇనుమడిస్తుందని అభిప్రాయపడ్డారు. బయో టెక్నాలజీ రంగంలో తమ కంపెనీ 40 సంవత్సరాలుగా పని చేస్తోందని, వంద దేశాల్లో కార్యకలాపాలు విస్తరించి ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా గుర్తింపు సాధించామని ఆమ్జెన్ ఎండీ డాక్టర్ రీస్ అన్నారు.

### గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు..

రాజధానిలో దశలవారీగా రూ.3,350 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామని, 'నెక్ట్స్ జనరేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్'ను నిర్మిస్తామని ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబుతో ఆ సంస్థ సీఈవో, చైర్మన్ వెంకట్ బుస్సా భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణలో విస్తరణ ప్రణాళికలతో పాటు భారీగా పెట్టుబడులను ప్రకటించారు. ఆరమ్ సంస్థ నిర్ణయంపై సీఎం రేవంత్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రీన్‌డేటా సెంటర్ ఏర్పాటుతో రాష్ట్రంలో భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

### పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి: మంత్రి శ్రీధర్ బాబు

రాబోయే పదేళ్లలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల (రూ. 80లక్షల కోట్లు) స్థాయికి తీసుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకన్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌ను పునర్నిర్మించే వ్యూహంతో ఉన్నామని వివరించారు. హైదరాబాద్ త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీ సెంటర్‌గా అవతరిస్తుందని చెప్పారు. టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉందని, యునికార్న్ ప్రతినిధులు హైదరాబాద్‌ను సందర్శించాలని ఆహ్వానించారు.

## నిజామాబాద్ మునిసిపాలిటీలో అవినీతి కొండ

- మొదటిపేజీ తరువాయి

నరేందర్‌ను అరెస్టు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న సమాచారంతో ఏసీబీ అధికారులు శుక్రవారం దాసరి నరేందర్ ఇంటితో పాటు ఆయన కార్యాలయం, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. ఉదయం 5 గంటలకు మొదలైన సోదాలు అర్ధరాత్రి దాటినా కొనసాగాయి. హైదరాబాద్ నుంచి వచ్చిన 25 మంది ఏసీబీ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు.

మునిసిపల్ కార్పొరేషన్‌లో నరేందర్ చాలా కాలంగా సూపరింటెండెంట్‌గా పనిచేస్తూనే ఇన్‌చార్జి రెవెన్యూ అధికారిగానూ కొనసాగుతున్నారు. ఏళ్లతరబడి ఒకేచోట పనిచేయడంతో అనుమతుల విషయంలో అన్నీ తానే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే, కొంతకాలంగా నరేందర్‌పై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులకు నివేదించినా పట్టించుకోకపోవడంతో కొంతమంది ఏకంగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ సీవీ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం తనిఖీలను చేపట్టారు. నరేందర్ ఇంట్లో ఏసీబీ తనిఖీలు మొదలయ్యాయని తెలవగానే కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఇతర ఉద్యోగుల్లోనూ అలజడి మొదలైంది. కార్పొరేషన్ పరిధిలో పన్నుల వసూళ్ల నుంచి భవనాల అనుమతుల వరకు ఎక్కువ శాతం నిబంధనలకు విరుద్ధంగానే జరుగుతున్నాయి. కొన్ని భవనాలకు కార్పొరేషన్ పరిధిలోని మాస్టర్ ప్లాన్‌కు భిన్నంగా అనుమతులిస్తున్నారు. నిర్మాణాలు చేపడుతున్నారు.

## ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యం: సీతక్క

- మొదటిపేజీ తరువాయి

అనుసరిస్తున్నారని, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆదివాసీలకు అటవీభూములపై హక్కులు కల్పించేలా చట్టం తీసుకొచ్చారని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆ చట్టానికి తూట్లు పడేలా వ్యవహరిస్తుందన్నారు. గ్రామసభల అనుమతులు లేకుండా ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో మైనింగ్ చేసేలా చట్ట సవరణ చేయడాన్ని తప్పుపట్టారు. పదేళ్ల భారాస పాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. జీవవైవిధ్యాన్ని కాపాడటంలో ఆదివాసీల పాత్ర కీలకమన్నారు. తనకు 8 మంది అక్కచెల్లెళ్లు ఉన్నారని, మంత్రి సీతక్క 9వ చెల్లెలని అన్నారు. అనంతరం ఆదివాసీ ప్రదర్శనను మంత్రి సీతక్క తిలకించి అభినందించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డా.శరత్, గురుకులాల కార్యదర్శి కె.సీతాలక్ష్మీ, ఉన్నతాధికారులు, ఆదివాసీలు పాల్గొన్నారు.



## వైరా వేదికగా రుణమాఫీ ఛాలెంజ్‌ను నిరూపించుకుంటాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వైరా: రాష్ట్రంలోని రైతులకు ఆగస్టు 15వ తేదీ నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఛాలెంజ్‌ను నిరూపించుకోనున్నామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా వైరా వేదిక నుంచి రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులకు రుణవిముక్తి కల్పిస్తామన్నారు. శుక్రవారం వైరా పురపాలికతోపాటు మండలంలోని ఆయన స్వగ్రామం స్నానాల లక్ష్మీపురంలో సుమారు రూ. 100 కోట్ల విలువైన పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున సీతారామ పంప్‌హౌస్‌లను ప్రారంభించిన అనంతరం వైరాలో పండుగలా బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. "గతంలో ఎన్నడూలేని విధంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించాం. మా ప్రభుత్వం కేవలం రూ.75 కోట్లతో రాజీవ్ లింకు కెనాల్‌ను నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువకు లింకు చేసి అక్కడి నుంచి వైరా జలాశయానికి గోదావరి జలాలను మూడు నెలల్లోనే తీసుకొస్తుంది" అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఏం ధరించాలో ఎలా చెబుతారు?

హిజాబ్‌పైనే నిషేధమా? బొట్టు, తిలకంకు కూడా వర్తిస్తుందా?

ఇటువంటి నిర్ణయాలతో విద్యార్థినుల్ని సాధికారికతవైపు ఎలా తీసుకెళ్తారు?

హిజాబ్‌పై నిషేధం విధించిన ముంబై కాలేజీని నిలదీసిన సుప్రీంకోర్టు.. స్టే



న్యూఢిల్లీ, ఆగస్టు 9: కళాశాలకు వచ్చే విద్యార్థులు 'హిజాబ్, బురా?, నఖాబ్, టోపీ' వంటివి ధరించవద్దంటూ ఓ ముంబై కాలేజీ విధించిన నిషేధాన్ని సుప్రీంకోర్టు నిలిపివేసింది. ఏ దుస్తులు ధరించాలో నిర్ణయించుకునే స్వేచ్ఛ విద్యార్థినులకు ఉందని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ నిషేధం బొట్టు, తిలకంలకు కూడా వర్తిస్తుందా? అని ప్రశ్నించింది. 'ఏం ధరించాలో నిర్దేశించటం ద్వారా మహిళలను, విద్యార్థినులను ఏ విధంగా మీరు సాధికారితవైపు తీసుకెళ్తారు' అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా సదరు కళాశాల 'ఎన్‌జీ ఆచార్య, డీకే మరాఠే కాలేజీ' తరఫు న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ, తమది కో-ఎడ్యుకేషన్ కాలేజీ అని, విద్యార్థులు ఏయే మతాలకు చెందినవారో వెల్లడి కాకూడదనే ఉద్దేశంతోనే ఈ ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ.. 'అలా అనుకుంటే విద్యార్థుల పేర్ల ద్వారానే వారు ఏ మతానికి చెందిన వారో తెలుస్తుంది కదా? ఇటువంటి నిర్ణయాలను వారిపై రుద్దకండి' అని పేర్కొన్నారు. జస్టిస్ సంజయ్‌కుమార్ కూడా దీనిపై స్పందిస్తూ.. 'స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత దేశంలో పలు మతాలు ఉన్నాయని ఇప్పుడు మీరు గుర్తించటం దురదృష్టకరం. విద్యార్థినులు హిజాబ్ మొదలైన వాటిని ధరిస్తున్న విషయాన్ని ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడే మీరు నిద్రలోంచి లేచినట్లుగా గుర్తించారు' అని పేర్కొన్నారు. కాలేజీ క్యాంప్‌సలో ఎవరూ హిజాబ్, టోపీ, బ్యాడ్జీలు ధరించవద్దంటూ జారీ చేసిన ఆదేశాలపై కోర్టు స్టే విధించింది. విచారణను నవంబరు 18కి వాయిదా వేసింది.

### కొందరు కాలేజీకి రావటం మానేశారు!

పిటిషన్లు దాఖలు చేసిన విద్యార్థినుల తరఫున వాదనలు వినిపించిన న్యాయవాదులు కొలిన్ గోంజాల్వెజ్, అబిహ జైదీ.. హిజాబ్‌పై నిషేధం వల్ల కొందరు విద్యార్థినులు కాలేజీకి వెళ్లటం మానుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ తరఫు లాయర్ వాదిస్తూ, కాలేజీకి వచ్చిన తర్వాత హిజాబ్, బురా?లను తీసి భద్రపర్చుకోవటానికి లాకర్ సదుపాయం కల్పించామని, కాలేజీలో ఉన్న 441 మంది ముస్లిం విద్యార్థినుల్లో పిటిషన్ వేసిన ముగ్గురికి తప్ప ఇతరులెవరికీ అభ్యంతరం లేదన్నారు.

### విస్తృత ధర్మాసనం విచారణ?

కర్ణాటకలో గత బీజేపీ ప్రభుత్వం.. విద్యాసంస్థల్లో హిజాబ్‌ను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేయటం, దానిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే. దీనిపై 2022 అక్టోబరు 13న సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనంలో ఒక న్యాయమూర్తి అనుకూలంగా, మరో న్యాయమూర్తి వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. దీంతో ఈ అంశంపై విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసే అంశం పెండింగ్‌లో ఉంది.

## ఆదివాసీలకు కావాల్సినవన్నీ అందిస్తాం

**పేదరికం నుంచి బయటకు తెస్తాం..**

**ఏఐ రోజుల్లోనూ డోలీ మోతలా?**

**ఈ పరిస్థితి తొలగాలని నాడు 'చైతన్యం' పథకం తెచ్చాం**

**ఏజెన్సీల్లో ఫీడర్ అంబులెన్స్‌లు పెట్టాం.. వాటిని వైసీపీ మూలనపడేయటంతో తిరిగి డోలీ కష్టాలు**

**ప్రపంచ నగరాల్లో అరకు కాఫీకి ప్రచారం..**

**ఆదివాసీ దినోత్సవంలో సీఎం చంద్రబాబు**



అమరావతి, ఆగస్టు 9 : రాష్ట్రంలో ఎక్కడ పేదవాడుంటే అక్కడకొచ్చి, కావాల్సిన వనరులిచ్చి పేదరికం నుంచి బయటకు తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "గతంలో గిరిజనుల కోసం చైతన్యం కార్యక్రమం తీసుకొచ్చాను. ఈరోజు నుంచి చైతన్యం 2.0ను తీసుకొస్తున్నాను. గిరిజనుల మోముల్లో సంతోషం నింపడం ఈ కార్యక్రమం లక్ష్యం" అని చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివాసీలు పండించిన ఉత్పత్తులు, తయారుచేసిన కళాకృతులను పరిశీలించారు. అరకు కాఫీని తాగారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆదివాసీల పాత్ర, చరిత్రను తెలిపే ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. గిరిజనులు పేదరికంలో పుట్టి పేదరికంలోనే చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పని చేసినా పేదలను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. "ఆదివాసీల్లో పేదరికం ఎక్కువగా ఉంది.. వారిని అన్ని విధాలా పైకి తీసుకొచ్చే బాధ్యత నాది. రాబోయే ఐదేళ్లలో నిర్దిష్ట ప్రణాళికతో పేదరికాన్ని తగ్గిస్తాం. పేరుకు పథకాలివ్వడం కాదు. అవి ఫలితాన్నిచ్చేలా ఉండాలి. గిరిజనుల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొస్తాం. ఏఐ గురించి మాట్లాడుకుంటున్న ఈ రోజుల్లో డోలీమోతలు కనబడటం చాలా బా?ధగా ఉంది. రహదారి సదుపాయం లేని ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు డోలీల్లో వెళ్తున్నారని గుర్తించి ఫీడర్ అంబులెన్సులు తీసుకొచ్చాం. కానీ గత ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసింది. మళ్లీ డోలీల్లో మోసుకొచ్చే పరిస్థితికి తీసుకొచ్చింది. డోలీల్లోనే ప్రసవాలు అవుతున్నాయంటే ఏంటీ ఈ దౌర్భాగ్యం?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

### డీఎస్సీ రాసే గిరిజన అభ్యర్థులకు శిక్షణ

"ఇటీవల 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. డీఎస్సీ రాసే గిరిజన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తాం. అరకు గిరిజన నృత్యం దేశంలోనే ప్రత్యేకమైంది. ఇంత కళ చేతిలో ఉంచుకుని కూడా ఆదివాసీలు చాలా రంగాల్లో వెనుకబడి ఉన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి ప్రకటించగానే జీవో 127ను నాడు టీడీపీ ప్రభుత్వం విడుదల చేసింది. కానీ గత ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవం నిర్వహించడం ఆపేసింది. నేను రాజకీయ వివక్ష చూపించను. కక్ష సాధింపులకు పాల్పడను. కానీ దోచిన సొమ్మును రికవరీ చేసి పేదలకు ఖర్చు పెడతాం ఆదివాసీలకు శౌర్యం, ప్రతిభ, నైపుణ్యం ఉంటాయి. ప్రకృతిని ఆరాధిస్తారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆదివాసీలు పెద్దఎత్తున పోరాడారు. గిరిజనుల్లో అనేక కట్టుబాట్లు ఉన్నాయి. జీవన ప్రమాణాలు తక్కువ. వారికి కనీసం రోడ్లు కూడా సరిగా లేవు. ఈ పరిస్థితిని తొలగించడానికి గతంలో చైతన్యం కార్యక్రమం రూపొందించాం. అరకు కాఫీని ప్రమోట్ చేశాం. గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకున్నాం. పారిసలో కూడా ప్రస్తుతం అరకు కాఫీ అమ్ముతున్నారు. ప్రధాని మోదీ వైజాగ్‌కు వచ్చినప్పుడు అరకు కాఫీ రుచి చూశారు. ఆ విషయం ఇటీవల పార్లమెంటులో ఆయన పంచుకున్నారు."

### ఆదివాసీలకు అడిగినవన్నీ చేస్తా...

"గిరిజన యోధుల త్యాగాలను తెలియజేసేందుకు లంబసింగిలో మ్యూజియం ఏర్పాటు చేస్తాం. గిరిజనులకు ట్రైకార్ ద్వారా రుణాలందిస్తాం. 2014-19లో ఇచ్చినట్లుగానే ఇన్నోవా కార్లు ఆదివాసీ యువతకు అందిస్తాం. గతంలో 80 స్కూళ్లను రెసిడెన్షియల్‌గా మార్చాం. వాటి కోసం కొత్త భవనాలు నిర్మిస్తాం. గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఏఎన్ఎంలను ట్రైబల్ స్కూళ్లలో పెట్టి పిల్లల ఆరోగ్యాల్ని పర్యవేక్షిస్తాం. అరకు కాఫీ నాణ్యతను పెంపొందిస్తాం. వాణిజ్య పంటల కంటే కాఫీ పంటకు ఆదాయం అధికంగా వచ్చేలా చేస్తాం. ఆర్గానిక్ పంటల ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పిస్తాం. జీఓ నెం.3ను నేనే తీసుకొచ్చాను. విశాఖలో ఎన్నికలు ఉండటం వల్ల దానిపై మాట్లాడలేకపోతున్నాను. సీతంపేట ఐటీడీఏల్లో రూ.7కోట్లతో సమగ్ర పసుపు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం. ఎన్టీఆర్ ఎడ్వంచర్ పార్క్ రూ.2.54 కోట్లతో అభివృద్ధి చేస్తాం.

# సామాజిక న్యాయానికి సిలబస్ పి.శివశంకర్

**పట్టుదల, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దూరదృష్టి, దృఢ సంకల్పం ఉంటే పేద కుటుంబంలో పుట్టిన అత్యంత శిఖరాలకు అందుకోవచ్చని నిరూపించిన ఆదర్శమూర్తి జస్టిస్ శివశంకర్.**

ఆయన జీవితం–పోరాటం ఈ నవతరానికి ఎంతో అవసరం. తెలుగు రాష్ట్రాలలో సామాజిక న్యాయం కోసం సుప్రీంకోర్టులో రిజర్వేషన్ పై కేసును గెలిపించడంలో ఆయన పాత్ర అమోఘమైంది. దీని ఫలితంగానే 1972 నుంచి పూర్వ ఆంధ్ర ప్రదేశ్ లో 25 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేశారు. అందుకే ఆయన జీవితం రేపటి బహుజన ఉద్యమాలకు, సామాజిక న్యాయానికి సిలబస్ అని అంటారు. పి.శివశంకర్ జీవితంలో జరిగిన ఘటనలు ఏ నాయకుడుకి జరగకపోవచ్చు. ఆయన జీవితాన్ని ఒక సినిమాగా తీస్తే, ఓ సామాన్యుడి జీవితంలో ఎన్ని మలుపులు ఉంటాయో,అంతకన్నా ఎక్కువే ఆయన జీవితంలో భిన్న కోణాలు దర్శనమిస్తాయి. అతడు మున్నూరు కాపు సామాజిక వర్గంలో ని ఒక పేద కుటుంబంలో జన్మించి. ఉన్నత చదువుల కోసం చెప్పులు కుట్టి, న్యాయ విద్య పూర్తి చేశారంటే, అతనికి ఎంత సామాజిక స్పృహ ఉందో దీన్ని బట్టి అర్థం అవుతుంది.ఆయన అనుభవించిన కష్టాలు మరే నాయకుడు అనుభవించకపోవచ్చు. తాను ఎక్కవలసిన మెట్లను తానే నిర్మించుకొని,ఒక్కొక్కటిగా ఎక్కుతూ కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన నేత. రెండు దశాబ్దాల ప్రజా ప్రస్థానంలో కాలం ఆయనకు ఎన్నో అనుభవాలు నేర్పింది. తన జీవితంలో ఎదురైన కష్టాలను బాధలను దుఃఖాన్ని ఎదుర్కొని ఓ తిరుగులేని శక్తిగా నిలబడ్డారు.

శివ శంకర్ లో ఒక కథానాయకుడు ఉన్నాడు. ఒక మాస్ లీడర్ ఉన్నాడు. అన్నిటికీ మించి శివశంకర్ లో మానవతా విలువలు కలిగిన ఒక డైనమిక్ నాయకుడు ఉన్నాడు.ఓ సామాన్యుడి జీవితంలో ఎన్ని మలుపులు ఉంటాయో , అతని జీవితంలో సాధారణ స్థాయి నుండి రాజకీయాల్లో శాసించే స్థాయికి ఎదగడం ఆయనకే చెల్లింది. శివ శంకర్ జీవితంలో కష్టాలను, నష్టాలను, సమస్యలను ఎదుర్కొని ఒక తిరుగులేని శక్తిగా నిలబడ్డారు. ఎన్నో సౌకర్యాలు ఉండే న్యాయమూర్తి పదవికి 11 నెలల్లోనే రాజీనామా చేశారంటే, అతని గుండె ధైర్యంను మెచ్చుకోవాలి. కింది స్థాయి నుంచి ఎదిగి రాజకీయ నాయకులు అయ్యే వారు చాల మంది ఉంటారు.కాని బలహీన వర్గాల కుటుంబంలో అది కూడా ఒక పేద కుటుంబంలో పుట్టి దేశ రాజకీయలను రెండు దశాబ్ధాల పాటు శాసించే స్థాయికి ఎదగటం అంటే మాములు విషయం కాదు. అది కూడా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లాంటి శక్తి శాలికి కుడి భుజంలాగా ఉండటం అంటే అంత సులువు కాదు. శివ శంకర్ రాజకీయాలలోకి ప్రవేశించడానికి బలీయమైన కారణాలు



ఎన్నో దోహదం చేశాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు, దళిత కులాలకు జరుగుతున్న అన్యాయాలు చూసినప్పుడు, వాటిని మౌనంగా భరించలేక, ఆధిపత్య కులాలు వేసిన చిక్కుముడులు మనమే విప్పాలని తోటి వారికీ ఆసరా గా నిలిచి వారికీ న్యాయం జరిగేందుకు కృషి చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల్లో పోటీచేస్తున్నానని తెలిపారు. పుంజాల శివశంకర్ నాయకత్వ లక్షణాలు గుర్తించి ఇందిరా గాంధీ 1979 లో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గము నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా లోకసభ కు పోటీ చేసె అవకాశం కల్పించింది. ప్రతిష్టాత్మకంగా భావించి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.ఆ తర్వాత 1980లో జరిగిన ఎన్నికలోనూ తిరిగి పి.శివశంకర్ సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి గెలిచారు.కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పి.శివశంకర్ చేపట్టిన సంస్కరణ వల్లే, బడుగు బలహీన వర్గాలకు చెందిన పలువురు న్యాయవాదులు హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమింపబడినారు. ఆయన చేసిన మార్పులు న్యాయ వ్యవస్థ చరిత్రలో నిలిచిపోతాయి. భారత దేశంలో న్యాయ వ్యవస్థలో పుంజాల శివశంకర్ చేసిన సంస్కరణల ఫలితాలను అణగారినవర్గాలు ఇపుడు అనుభవిస్తున్నాయి.హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యే వ్యక్తుల దగ్గర నుంచి శాశ్వత న్యాయమూర్తిగా ఇతర హైకోర్టులో పనిచేయడానికి అంగీకారాన్ని తీసుకోవాలని ఆయన ఒక సర్కులర్ జారీ చేశారు. శివశంకర్ చేపట్టిన సంస్కరణ వల్లనే న్యాయ వ్యవస్థలో 1980 తర్వాత ఇతర కులాలకు చెందిన న్యాయవాదులు న్యాయమూర్తులుగా నియమింపబడినారు.

జాతీయ సమైక్యత కోరుకుంటున్నారు ఎవరైనా సరే, శివశంకర్ స్ఫూర్తిని చేపట్టే ప్రయత్నం చేయాలి. అయన మొదటిసారిగా 1977లోఇందిరా గాంధీని కలిసిన తర్వాత, అనతికాలంలోనే ఇందిరా కుటుంబానికి అత్యంత సన్నిహితుడైనాడు.తమ అపర విజ్ఞానంతో ఆమె మనస్సు చూరగొనడమే కాకుండా అతి తక్కువ కాలంలో ఆమెకు అత్యంత సన్నిహితుడైనాడు. కేంద్ర మంత్రిగా ప్రధాని కిచెన్ క్యాబినెట్ లో ప్రధాన పాత్ర పోషిచాడు. భారతదేశం చరిత్రలో ఒక అరుదైన నాయకుడు పుంజాల శివశంకర్. గొప్ప విజన్ కలిగి ఉండి అపారమైన ప్రజ్ఞ గల , పని విధానం మార్గం తెలిసిన పుంజాల శివశంకర్ జీవితాంతం అత్యున్నత విలువలు పాటించిన మహానీయుడు. అందుకే పి శివ శంకర్ ప్రధానమంత్రి తర్వాత దేశములో అత్యంత శక్తివంతమ్కెన వ్యక్తి" అని 1986 లో ఇండియా టుడె పత్రిక తెలిపింది.

సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలు అంటే అందరికీ చులకనే. ప్రతి దాంట్లో అన్యాయమే. ఈ వర్గాల తరపున పోరాడే వాళ్ళు చాలా అరుదు. కొంతమంది వ్యక్తులు చివరికి లక్ష్యాలు చేయించాక పోరాటాలను మధ్యలోనే వదిలేస్తారు. శివ శంకర్ పీడిత వర్గాల కోసం పోరాటం చేస్తూ, బహుదూరపు బాటసారిగా చరిత్రలో నిలిచారు. ఇప్పుడు శివశంకర్ గారు లేరు. ఆయన పిలుపు ఉంది. ఆయన స్ఫూర్తి ఉంది. ఆయన్ని స్మరించుకోవడం అంటే ఆయన ఇచ్చిన పిలుపును ఒక క్రియాశీలమైన ఆచరణగా అనువదించడం. రాష్ట్రంలో మిగతా అందరికంటే యువత పైన బహుజన సమాజం పైన ఆ బాధ్యత ఎక్కువగా ఉంది. . సమాజంలో అణగారిన వర్గాలు విద్య, పరిశ్రమలు, రాజకీయాలలో అభివృద్ధి చెందాలనే నా ఆశ అని తెలిపారు. బీసీ కులాలు, దళితకులాలు చేయి చేయి కలిపితే బహుజన రాజ్యాధికారం రావాలనే ఆశ. ఈ కులాల్లో అవగాహన లేకపోవడం వల్లనే అగ్ర కులాలు అధికారాన్ని అనుభవిస్తున్నాయి. శివశంకర్ ఒక సందర్భంలో తన అనుభవాన్ని రంగరించి ఒక మాట చెప్పారు. తెలివితేటల కంటే నిరంతర కృషి ఉంటె మనుష్యులు మహా పురుషులు అవుతారు అని పేర్కొన్నారు.



నవ తరమా, ఓ యువ తరమా నేడు పుంజాల శివశంకర్ 95 జయంతి సందర్భంగా బీసీలలో చేతనను పునర్ జాగృతం చేద్దాం. విద్య, ఉపాధి, రాజకీయాల్లో మన వాటా కోసం ఆ మహానీయుడి బాటలో నడుద్దాం.

– ఎం.సంతోష్, వ్యాసకర్త



## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి..

**ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం..**

**ఆలయ నిర్మాణంలో నా వంతు సహాయంగా స్లాబ్ వేయించడం నా పూర్వ జన్మ సుకృతం: నీలం మధు ముదిరాజ్**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండడానికి ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం పటాన్చెరువు మండలం ముత్తంగి గ్రామపంచాయతీ పరిధిలోని న్యూటన్ కాలనీలో శివ పంచాయతన నాగేంద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరుస్తుందన్నారు. ఆలయాల నిర్మాణానికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దత్తు పంతులు, గడిల శ్రీధర్ గౌడ్, సిహెచ్ సంజీవ, వెంకట్ రెడ్డి, అరవింద్ గౌడ్,అర్జున్,రమేష్,సురేష్, ప్రవీణ్ గౌడ్, భక్తులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వైద్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి: పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, ఆగస్టు 09 (వాయిస్ టుడే ప్రతినిధి): నిరుపేదలకు వైద్య సేవలను అందించేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్ట లోని లోహియా నగర్ కు చెందిన క్రీడాకారుడు మణికంట అనారోగ్యంతో సతమతమవుతోండగా, ఆయన కాలికి శస్త్ర చికిత్స నిమిత్తమై రూ.75 వేల మేరకు విలువ చేసే ఎల్.ఓ.సీ. పత్రాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సమకూర్చి శుక్రవారం తన కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎంఎల్సీ ప్రొద్దుటూరి రమేష్ తో పాటు బీ.ఆర్.ఎస్. నేతలు పాల్గొన్నారు. పేద ప్రజలకు పద్మారావు గౌడ్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఎంఎల్సీ రమేష్ కొనియాడారు.

# ఏషియన్ ఈఎన్టీ కేర్ సెంటర్, వివేకానంద క్లినిక్స్ నూతన శాఖను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, ( వాయిస్ టూ డే) భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రధాన ఆరోగ్య గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలతో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ ముందుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం బేగంపేటలోని ఏషియన్ ఈఎన్టీ కేర్ సెంటర్, వివేకానంద క్లినిక్స్ నూతన శాఖను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించి హాస్పిటల్లో ఆధునిక శాస్త్ర చికిత్సకు అందజేస్తున్న టెక్నాలజీ, వైద్య సేవలను పరిశీలించారు. ఏషియన్ ఏంటి కేర్ సెంటర్, వివేకానంద క్లినిక్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ఎన్ టి కేర్ సెంటర్ లో చెవి ముక్కు గొంతు స్పీచ్ సమస్యలన్నింటికీ ఒకే పరిష్కారంగా సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఏషియన్



ఈఎన్టీ కేర్ సెంటర్ వ్యవస్థాపక చైర్మన్, చీఫ్ ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ చావా ఆంజనేయులు తెలిపారు. వివేకానంద క్లినిక్ సహకారంతో ఈ ఎన్ టి, కార్డియాలజీ, రిహాబిలిటేషన్ ఇలా అన్ని విభాగాల డాక్టర్ల సేవలతోపాటు, డయాగ్నస్టిక్స్, ఎమర్జెన్సీ సేవలు, ఎండోస్కోపిక్, నావిగేషన్, లేజర్ శాస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో న్యూయార్క్, జర్మనీలోని యూనివర్సిటీల సహకారంతో వైద్యరంగంలో మరింత ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ నటుడు, జయభేరి గ్రూప్ చైర్మన్ మురళీమోహన్, సీరియల్ లో డాక్టర్ పాత్రతో అందరినీ ఆకట్టుకున్న కార్తీక్, డాక్టర్ కృష్ణలు పాల్గొని హాస్పిటల్స్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వివేకానంద హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గీత మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమ కుమార్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ వీజారెడ్డి, రాజశేఖర్ రాజ్ కుమార్లతోపాటు రాజా రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్**



ఎల్బీనగర్ ఆగస్టు 9 (వాయిస్ టుడే): సేవా దృక్పథంతో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ (టీహెచ్ సీఏఏ) , గ్లెన్ ఫీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్ హార్ట్ హాస్పిటల్ – హైదారాబాద్ వారు సంయుక్తంగా హైకోరు ప్రాంగణంలో మెగా హెల్త్ క్యాంపు ను నిర్వహించారు. ఈ క్యాంపు లో హమీద్ షేక్ పాల్గొని మాట్లాడారు. న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అహర్నిశలు ఆలోచిస్తోందని, ఆ దిశగా కృషి చేస్తోందని కితాబిచ్చారు. నిత్యం పని ఒత్తిడిలోనే నిమగ్నమయ్యే న్యాయవాదులంతా వారి యొక్క ఆరోగ్య సంరక్షణపై ప్రతేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆహార నియమాలను తూచా తప్పకుండా పాటించడంతో పాటుగా కొంతసమయాన్ని వ్యాయామం కోసం కేటాయించాలని కోరారు. తెలంగాణ హైకోర్టులో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికల్ ఫీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్ హార్ట్ హాస్పిటల్ యాజమాన్యానికి, హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన టీహెచ్ సీఏఏ అధ్యక్షుడు ఏ.రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు దీప్తి, కార్యదర్శులు శాంతి భూషణ్ రావు, సంజీవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోశాధికారి కట్టా శ్రావ్య, ఇతర సభ్యులకు హమీద్ షేక్ ధన్యవాదములు తెలిపారు.



## ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ ఎంపిఆర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా జరిగింది. మహంకాళి బోనాలను పురస్కరించుకొని గురువారం ఉప్పల్ లో ఎంపీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది.ఫలహారం బండి ఊరేగింపు,దేవతామూర్తుల వేషాధారణతో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్ లోని వీధులు, ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది.

## పటాన్చెరు డివిజన్ పరిధిని సందర్శించిన సంగారెడ్డి కలెక్టర్ శ్రీ వల్లూరి క్రాంతి

**పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**

**పటాన్ చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్....**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈరోజు శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పట్టణంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శాంతి మాట్లాడుతూ ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలాగా జిహెచ్ఎంసి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఐదు ముఖ్యభాగాలైన వ్యర్థాల తొలగింపు, దోమల నివారణ, చెరువుల పరిరక్షణ, డ్రైనేజీ నాలాల క్లీనింగ్, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం ప్రభుత్వ సిబ్బంది పాల్గొంటూ ప్రజలను మమేకం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి జిహెచ్ఎంసి సిబ్బందితో ముచ్చటించడం జరిగింది. అనంతరం పటాన్ చెరు డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి కొరత లేకుండా చూడాలని మౌలిక సదుపాయాలు కానీ, ట్రీట్మెంట్ విషయంలో కానీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, MRO రంగారావు, MPDO యాదగిరి, SS వెంకటేశ్వర్లు, AE శివకుమార్ జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ 32 వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

### బి.ఆర్.ఎస్. నాయకులు దుర్గాప్రసాద్ రెడ్డి

అంబర్ పేట:- ఆగస్టు 09బీ( వాయిస్ టూ డే) అంబర్పేట్ గోల్నాక లోనీ "హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్" వారి 32వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిఆర్ఎస్.సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పద్మావతి హాజరై క్రైస్తవ సోదరులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వార్షికోత్సవ సందర్భంగా వందలాది మంది భక్తులు పాల్గొని దేవుని ప్రత్యేక ప్రార్ధనలు, గీతాలపన చేశారు.ఈ సందర్భంగా హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ ప్రెసిడెంట్ పాస్టర్ సి.ఎస్.మూర్తి ను సన్మానించారు.అనంతరం పద్మావతిదుర్గా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ .. ఈ చర్చి వారు చేసే సేవా కార్యక్రమాలను ఆమె కొనియాడారు. దేవుని కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మధు సుదన్, పాస్టర్ వివేక్, పాస్టర్ సత్యం, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రాష్ట్రంలోని ప్రభుత్వ వర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్

సికింద్రాబాద్, ఆగస్టు 09 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు తక్షణమే పూర్తిస్థాయి (రెగ్యులర్) వైస్ చాన్సర్లను నియమించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. తద్వారా ఉన్నత విద్యను ప్రక్షాళన చేసి, వర్సిటీలను సమగ్ర అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను సందర్శించి, సమస్యలు పరిష్కరిస్తానని రేవంత్రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గద్దెనెక్కి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు వర్సిటీలను సందర్శించకుండా, సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్సిటీల వీసీల పదవీకాలం మే 21న ముగియగా, జూన్ 15వ తేదీ వరకు సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇంచార్జి వీసీలుగా నియమించి, పూర్తి స్థాయి వీసీలను నియమిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ఊసే మర్చిపోయిందని దుయ్యబట్టారు. రెండు నెలలు గడిచిపోయినా ఇప్పటివరకు సెర్చ్ కమిటీలను సైతం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. తక్షణమే వీసీలను నియమించకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. అన్ని వర్సిటీలకు అవసరమైన నిధులు కేటాయించి, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి, మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, నాయకులు గ్యార నరేశ్, భగత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నియామకాల్లో పారదర్శకత పాటించాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### గాంధీలో పలు పోస్టులకి ఇంటర్వ్యూల నిర్వహణ



సికింద్రాబాద్, ఆగస్టు 09 వాయిస్ టుడే ప్రతినిధి): వైద్య శాఖలో చేపడుతున్న నియామకాల్లో పారదర్శకత పాటించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. శుక్రవారం గాంధీ మెడికల్ కాలేజ్ పరిపాలన భవనంలో అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ ప్రెసిడెంట్ డాక్టర్స్ ఉద్యోగాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి హాజరై నియామకాల ప్రక్రియను పరిశీలించారు. గాంధీ ఆసుపత్రిలో వివిధ కేటగిరీలలో పనిచేయడానికి మొత్తం 60 మందికి కాంటాక్ట్ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన ధ్రువపత్రాల పరిశీలన, 13వ తేదీన అభ్యంతరాల స్వీకరణ చేపట్టి, 14వ తేదీన నియామక పత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంటర్వ్యూలలో డీఎంఈ డాక్టర్ ఎన్ వాణి, గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఇందిరా, సూపర్డెంట్ డాక్టర్ సిఎస్ఎన్ రాజ్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి శంకర్, డాక్టర్ వాలియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి రోజు గుడిలో ఓ మహిళ మృతి



జూబ్లీహిల్స్ 9 ఆగస్టు (వాయిస్ టుడే) నాగుల పంచమి రోజు ఆలయం పుట్ట చుట్టూ ప్రదక్షిణలో చేస్తూ ఓ మహిళా పేరు లక్ష్మి 46 సంవత్సరాలు నివాసి ఎస్ఆర్టి నగర్ బోరబండ మృతి చెందింది. శుక్రవారం రోజు నాగుల పంచమి కావడంతో బోరబండ బస్ స్టాప్ సమీపంలో ఉన్న హనుమాన్ ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి పుట్ట దగ్గర ఉదయం 8 గంటల సమయంలో పుట్ట దగ్గర భక్తురాలు లక్ష్మీ అనే మహిళ కళ్ళు తిరిగి పడిపోవడంతో హాస్పిటల్ తరలించగా తన ప్రాణాల్ని కోల్పోయింది.

# మానవ మనుగడకు జీవనాధారం పచ్చని చెట్లు ప్రాణవాయువు

### కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



శేరిలింగంపల్లిబీ ఆగష్టు 9(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో డీసీ శ్రీ కృష్ణయ్య డీసీ మోహన్ రెడ్డి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఏఎంఓహెచ్ మమత తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటి, చెరువులో దోమల లార్వా నిర్ములనకు ఆయిల్ బాల్స్ ను వేసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దోమల నివారణ అవగహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు 5 రోజుల పాటు నిర్వహించారు. మొదటి రోజు వ్యర్థాల తొలగింపు రెండవ రోజు దోమల నివారణ, మూడవ రోజు చెరువుల సంరక్షణ, నాల్గవ రోజు నాలల క్లినింగ్, ఐదవ రోజు వన మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, కాలనీ లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, దోమల నిర్వహణకు చర్యలు తీసుంటామని, చెరువులను సంరక్షణ కార్యక్రమలు, నాలల క్లినింగ్, వన మహోత్సవం వంటి కార్యక్రమాలు చెప్పటి కాలనీ లను సుందర శోభిత వనంలుగా తీర్చిదిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు,సామాజిక వేత్తలు అందరి సమిష్టి కృషి తో బస్తీలు,కాలనీ లు ఆదర్శవంతమైన, సుందరవనంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపయోగపడుతుంది అని, అందరి సమిష్టి కృషి తో, అందరి భాగస్వామ్యం తో మన ప్రాంతలను అభివృద్ధి పరుచుకోవాలని , అదేవిధంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మరియు నీటి నిల్వ డ్రమ్ములు మరియు కూలర్ లో వారంలో ఒకసారి పూర్తిగా నీళ్లు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు మరియు దోమల నివారణకు సాధ్యమవుతుంది అని అదేవిధంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు తదితర సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇప్పటి నుంచే ప్రజలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని. వర్షా కాలంలో ఎలాంటి రోగాలు రాకూడదంటే ఇప్పటి నుండే మనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అందుకు ప్రతి ఒక్కరూ తమ సొంత గృహాలు, తమ పరిసరాల పారిశుద్ధ్యం, పరిశుభ్రత పైన దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే అవకాశం ఉందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలని, అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలని, కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని, మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి అని ,నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదేనని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు, యు బి డి డైరెక్టర్ శ్రీనివాసరావు, మేనేజర్ రఘువీర్ రెడ్డి, ఎస్సార్పీ సత్యనారాయణ, ఎంటమాలజీ సూపర్ వైజర్ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## రాష్ట్రంలో బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి

### రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను కోరిన డాక్టర్ వెంకటేష్ చౌహన్



సికింద్రాబాద్, ఆగస్టు 09 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన శక్తి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్ కోరారు. ఈ మేరకు ఢిల్లీలో రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేను కలిసి బంజారా ఎమ్మెల్యేలకు అవకాశం ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న గిరిజన బంజారా సామాజిక వర్గం నుండి నలుగురు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. సీనియర్ ఎమ్మెల్యే అయిన బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే గత ప్రభుత్వంలో బంజారాలను పూర్తిగా విస్మరించారని అభివృద్ధికి నోచుకోని పరిస్థితిలో బంజారా జాతి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి గిరిజన బంజారాలు మద్దతు నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ జాతి పట్ల స్పందించి మంత్రి పదవి ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాజేష్ నాయక్, శరత్ నాయక్, చిరంజీవి నాయక్, రమేష్ రాథోడ్, శివాజీ నాయక్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణతోనే స్వచ్ఛత పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటండి

### కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

కూకట్పల్లి, ఆగష్టు 8(వాయిస్ టుడే) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం వనమహోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ లోని వార్డ్ కార్యాలయంలో బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రమేష్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి తమ వంతుగా కృషి చేయాలని ఇంటి ముందు మొక్కలు నాటి ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టాక్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జవాన్ అహ్మద్, ఎస్ఎఫ్ఏ చిరంజీవి, భాస్కర్ రావు, ఆర్పిలు జగదేవి, ఉష రాణి, జోజొమ్మ, శైలు, ఈశ్వరి, మహాలక్ష్మి, విజయలక్ష్మి , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాణ్ణి కాపాడుకుందాం: ఎండి చున్ను పాషా

కూకట్ పల్లి : ఆగష్టు 9(వాయిస్ టుడే) స్వచ్ఛదన పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆంజనేయ నగర్ కాలనీలో శుక్రవారం మూసా పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి చున్ను పాషా ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణం కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటీ, వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్, నహీం, హల్లు, శివప్రసాద్ , టీంకు, ఖాజా, పాషా తదితరులు పాల్గొన్నారు.





## బోయిన్పల్లిలో నూతన వ్యాపారానికి రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

కంటోన్మెంట్,ఆగస్టు 9 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్పల్లి లో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఉమా మల్లికార్జున ట్రేడర్స్ ఎలక్ట్రికల్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సత్కరించారు అనంతరం షాపులో మొదటి బోనిగ చేసి ఒక ఫ్యాన్ ను కొనుగోలు చేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి షాప్ యజమానితో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసుకున్న నీ వ్యాపారం అంచలంచలుగా ఎదిగి గొప్ప వ్యాపారవేత్త కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టింకు గౌడ్, కుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాటిన మొక్కలు రేపటి భావితరాలకు మనుగడ కావాలి: కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి, ఆగష్టు 9(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో జిహెచ్ఎంసి పలు శాఖల సంబంధిత అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొని మొక్కలు నాటిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ ప్రజలంతా భాగస్వాములు కావాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని, పచ్చదనం, పరిశుభ్రతతో మన పరిసరాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, పాఠశాలల చుట్టుపక్కల, ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని స్టాలిన్ నగర్ కాలనీ వాసులకు సూచించారు. మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలాని మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడుతాయని స్వచ్ఛదనం - పచ్చదనం అందరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ దుర్గాప్రసాద్, వార్డ్ ఆఫీసర్ కృష్ణ, స్థానిక నాయకులు రాణి, వెంకటేష్, శ్యామల, దేవేందర్ భాగ్యమ్మ , లావణ్య, లక్ష్మీ, మహేష్, జిహెచ్ఎంసి ఎస్ఆర్పీ ఎస్ఎఫ్ఐ లు మరియు మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్టాలిన్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## నగర సివిల్ కోర్టులో మాజీ కేంద్రమంత్రి న్యాయ కోవిదులు పుంజాల శివశంకర్ చిత్రపటం ఆవిష్కరణ

హైదరాబాద్‌బీ ఆగష్టు9 (వాయిస్ టుడే) కేంద్ర మాజీ మంత్రి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి, సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, దివంగత పుంజాల శివశంకర్ 95వ జయంతిని సిటీ సివిల్ కోర్టులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్స్ హాలులో జస్టిస్ పుంజాల శివశంకర్ చిత్రపటాన్ని జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జ్ రేణుక యారా, లా సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ రేండ్ల తిరుపతి, పుంజాల శివశంకర్ తనయుడు డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్, నరసింహారెడ్డి, కె సునీల్ గౌడ్, బి శంకర్, సిటీ సివిల్ కోడ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసాచారి, కార్యదర్శి దుబ్బాక హర్షవర్ధన్, అడ్వకేట్ సొసైటీ అధ్యక్షులు, ఆలుగడ్డల, కార్యదర్శి పోలిచెట్టి రవి, ఉపాధ్యక్షులు ఆకుల మాణిక్ ప్రభు, మాజీ డైరెక్టర్లు ప్రమోద్ కుమార్ కేడియా, కొండూరు వినోద్ కుమార్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.




## బాలాజీ నగర్ డివిజన్‌లో మొక్కలు నాటేందుకు శ్రీకారం యూత్ కాంగ్రెస్ నాయకుల శ్రీకారం



కూకట్‌పల్లి : ఆగష్టు 9(వాయిస్ టుడే) ఇండియన్ యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఐవైసీ అధ్యక్షుడు బివి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జి ఖలీద్ భాయ్ ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలాజీ నగర్ డివిజన్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు రాయపాటి హరీష్ , సప్పిడి వినీత్ , ఎండీ నయీమ్‌లు మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎండీ మోసిన్, శ్రవణ్ టింకు, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమం 82 సం. పూర్తి.. రాష్ట్ర సేవాదాల్ తరపున జెండా ఆవిష్కరణ



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- గాంధీ భవన్ నందు క్విట్ ఇండియా ఉద్యమం 82 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర సేవాదాల తరఫున గాంధీభవనందు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం నందు రాష్ట్ర పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాష్ట్ర సేవాదాల అధ్యక్షులు మిద్దెలజితేందర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది.అనంతరం గాంధీభవన్ నుంచి గన్ పార్క్ వరకు రాష్ట్ర సేవల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం నందు రాష్ట్ర సేవాదల ఇన్చార్జి వినోద్ కోలా పకన్,రాష్ట్ర సేవాదళ్ కో ఇన్చార్జ్ అబుల్ సమిత్ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ఇన్చార్జి రాష్ట్ర అధ్యక్షులు సేవాదళ్ జగ్గారెడ్డి మాట్లాడుతూ సేవాదళ్ ప్రాముఖ్యత గూర్చి పార్టీకి ఎంతో క్రియాశీలమని జగ్గారెడ్డి కొనియాడారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ పార్టీకి వెన్ను లాంటిదని అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ మాట్లాడుతూ కిట్ ఇండియా ఉద్యమం భారత దేశంలో ఎంతో క్రియాశీలమైందని బ్రిటిష్ పరిపాలన పై ముల్కీకో ఉద్యమం కాంగ్రెస్ సేవాదళ్ చేయడం జరిగింది.1942 ఆగస్టు 8 మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో క్విట్ ఇండియా తీర్మానం చేశారు. ఈ తీర్మానంలో బ్రిటిష్ పరిపాలపై పోరాటం ప్రారంభించాడు కాంగ్రెస్ క్రియాశీలంగా పాత్ర పోషించడం జరిగింది ఐదారు సంవత్సరాలు అపూర్వమైన గంద్రాగోళ సంఘటనలు జరిగాయన్నారు. గాంధీ ని పూణే జైల్లో బంధించడం జరిగింది జోహార్ లాల్ నెహ్రుని అబ్దుల్ కలాం ఆజాద్ ని అందానగర్ హొటల్లో బంధించడం జరిగిందని, క్విట్ ఇండియా తీర్మానం చేసిన వెంటనే ప్రభుత్వం కాంగ్రెస్ నిషేధించడం జరిగింది అదే రోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డడంతో అందరినీ బంధించారన్నారు.అనంతరం ఉద్యమం గ్రామ గ్రామాన వెలువెత్తింది పాఠశాలలు సహాయాన్ని రాకరణ చేతివృత్తులు సహాయ నిరాకరణ చేశారన్నారు. గాంధీ 21 రోజులు నిరాహార దీక్ష చేశారని,అదేరోజు గాంధీజీని నిర్బంధ నుంచి విడుదల చేశారు. ఇండియా ఉద్యమానికి మూల కారణమైన రెండో ప్రపంచ యుద్ధం దీని ప్రధాన కారకుడైన హిట్లర్ ఆత్మహత్య చేసుకోవడంతో పరిసమాప్తమైంది హిందూస్తాన్ సేవాదళ్ సేవాదళ్ గా కాంగ్రెస్ పార్టీగా ఏర్పడిందనీ, సేవాదళ్ స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసింది క్విట్ ఇండియా ఉద్యమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్,యాదాద్రి జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, యాదాద్రి జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ జిల్లా మహిళాఆర్గనైజర్స్ గుప్పిడి శిరీష, మంచోజు ఉమారాణి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ధకూరి ప్రకాష్, శ్రీను, ప్రమీల,గండు నరసింహ, మాణిక్యరావు,సాగర్ రెడ్డి,శకుంతల, సేవాదళ్ వాల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆదివాసుల కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఎలను పటిష్ఠంగా అమలు చేయాలి

**మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు**

**ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా ఆదివాసీల దినోత్సవం**



సికింద్రాబాద్, ఆగస్టు 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆదివాసుల కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఎ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలనీ, వారికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలనీ మహారాష్ట్ర మాజీ గవర్న ర్ విద్యాసాగర్ రావు అన్నారు. శుక్రవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఆదివాసీ సంఘాల సమన్వయం తో ఘనంగా నిర్వహించిన ఆదివాసి దినోత్సవ సభ కు ముఖ్య అతిథిగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ హాజరై మాట్లాడారు. ఆదివాసులు భూమి నీ మాత్రమే వాళ్ళ జీవనాధారంగా చేసుకొని వాళ్ళు అభివృద్ధి చెందుతారన్నారు. ఆదివాసులకు 5 వ షెడ్యూల్ లో భూ బాగంలో ప్రత్యేకమైన చట్టాలు హక్కులు ఉన్నాయన్నారు. తెలుగు రాష్ట్ర లలో 1/70 చట్టం నీ అమలు చేయాలనీ అప్పుడు మాత్రమే ఆదివాసుల చేతులు నుండి భూములు అన్యాక్రాంతం కాకుండా ఉంటాయన్నారు. వారికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారనీ మాట్లాడారు. రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆదివాసీలకు చట్టాలు, హక్కులు కాపాడా లనీ, ముఖ్యంగా వారికి కేటాయించిన నిధులు అన్యాక్రాంతం అవుతున్నాయని, ప్రభుత్వలు ఆదివాసీలకు అందేలా చొరవ తీసుకోవాలని మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ రిజస్ట్రార్ ప్రొఫెసర్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆదివాసులకు విద్య రంగంలో తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఆధార్ సొసైటీ అధ్యక్షులు గొండి. రమణ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మాకు దక్కకుండా మా రిజర్వేషన్స్ లలో ఢీనోటి ఫైడ్ లంబాడా బంజార, యానాది, ఎరుకల వాళ్ళు అక్రమంగా లబ్ధి పొందుతున్నారని అందువల్ల మాకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటి కైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు1950 రాజ్యాంగ లో పొందు పరిచిన తొమ్మిది తెగలకు ప్రత్యికమైన చొరవ తీసుకోవాలి మాట్లాడరు, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు స్వాగతిస్తున్నా మన్నారు. మా రిజర్వేషన్స్ లలో డి ఎన్ టి లు గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యాపరంగా జీవో నం-149 ద్వారా వచ్చిన 2% ఉన్న ఎస్టీలు ఎస్టీలమని చెప్పుకుంటూ (లంబాడా, బంజార, యానాది, ఎరుకల) మాకు కేటాయించిన రిజర్వేషన్స్ నీ అక్రమంగా తీసుకుంటున్నారన్నారు. అసలైన ఆదివాసుల కు విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఆదివాసుల జనాభా గణన చేసి, తొమ్మిది తెగలకు సంబంధించిన చెంచు, కొండా రెడ్డి, కోలం, అందు, పర్ధన్, గోండి, నాయకపోడు, కోయ, తోటి లలో వర్గీకరణను సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను అమలు పరచాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ రాయ్ సెంటర్ సభ్యులు, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాలో నీ ఆదివాసులు యూనివర్సిటీ విద్యార్థులు, కొమరం భీం హాస్టల్ విద్యార్థులు కోయ బాయ్స్ విద్యార్థులు హేమండఫ్ బాలికల హాస్టల్ విద్యార్థుల లు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహన సిబ్బందికి అందజేసి వారికి సహకరించండి

**- భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం చివరి రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా బోనగిరి పట్టణంలో భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు వివిధ వార్డులలో పర్యటించారు. అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇండ్లలో ఉన్న తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇంటీ ముందు పారిశుద్య వాహనాలకు అందజేయాలని,ఇంటి ముందు వాటర్ నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అలాగే వార్డులో పెరిగే పిచ్చి మొక్కలను, డ్రైనేజీ సమస్యను ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలని,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,వార్డులో తిరిగే పిచ్చి కుక్కల గురించి సమాచారం సేకరించి అధికారులకు చెప్పాలన్నారు. స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మీ వార్డులో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలియజేశారు.ఆ తదుపరి ప్రతి శుక్రవారం డ్రైడే భువనగిరి పట్టణంలోని అన్ని వార్డులలో ఇట్టి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ప్రజలందరూ కూడా అప్రమత్తమై తరిమికొట్టుటకు గాను దోమలు వ్యాప్తి చెందకుండా నిల్వ ఉన్న నీటి పాత్రలు అనగా కూలర్లలో, కొబ్బరి చిప్పలలో, పూల కుండీలలో,టైర్లలో, గుంతలలో ఉన్న నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.అదేవిధంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, సీజనల్ వ్యాదులు, క్రిమి కీటకాల నుండి జాగ్రత్తగా ఉండి పారిశుద్యంపై అవగాహన కలిగియుండి భువనగిరి పట్టణాన్ని రాష్ట్రంలోనే పారిశుద్ధ/రహిత పట్టణంగా తీర్చిద్దాలని, అందుకు గాను ప్రజలు అధికారులకు సహకరించాలని కోరడం.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ప్రతేక అధికారులు, వార్డు అధికారులు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు మొక్కల పెంచి.. పర్యావరణాన్ని కాపాడండి

**- 35వ వార్డ్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- పచ్చదనం..స్వచ్ఛ ధనం పౌరశుభ్రతను కార్యక్రమంలో భాగంగా 35వ వార్డ్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మొక్కలు నాటారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ పచ్చదనం కోసం చెట్ల పెంపకం సామాజిక బాధ్యతగా గుర్తించి పెంపకం చేయాలని కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలోని రవీంద్ర భారత్ నగర్,మాటూరి బస్తి లోని ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ సందర్భంగా కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి టీపీసీసీ డెలికేట్ నెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం జనాభాకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టాలని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని అవగాహన కల్పించారు.ఇంటి ముందు మరియు పేరడీ ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. నేటి యువత పుట్టినరోజు వేడుకలకు వృధా ఖర్చులు చేయకుండా ప్రతి జన్మ దినం రోజున సామాజిక బాధ్యతగా గుర్తించి వారి పేరిట ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతు కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిలో ఆరోగ్యానికి వేపచెట్టు ఆదాయానికి టేకు చెట్టు ఆహ్లాదానికి కొబ్బరి చెట్టును పెంచుకోవాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ హమీద్ బాలరాజు వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం!

**కార్పొరేషన్‌లో ఇంటి పన్ను త్వరలో తక్కువచేస్తాం: కాబోయే మేయర్ అమర్ సింగ్**

**జక్క... ఆశలు గల్లంతు..!**



వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 09 మేడిపల్లి : ఎప్పటినుండో పీర్జాదిగూడ కార్పొరేషన్ ను కాంగ్రెస్ కైవశం చేసుకోవడానికి ఎత్తులు పై ఎత్తులు తో ప్రయత్నాలు చేస్తుండగా పీర్జాదిగూడ కూడా శుక్రవారం కాంగ్రెస్ ఖాతాకు చేరింది. శుక్రవారం ఉదయం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కీసరా ఆర్ డి ఓ సమక్షంలో 21 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ కు మద్దతు తెలపగ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై అవిశ్వాసం గెలిచింది. దింతో కాంగ్రెస్ ఖాతాలోకి మరో కార్పొరేషన్ కూడా చేరింది. పీర్జాదిగూడలో కాంగ్రెస్ జండా ఎగారావేయడానికి కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఎత్తులు పై ఎత్తులు వేశారు. అసలు ఇక్కడ కాంగ్రెస్ జీరో ఉండగా జీరో నుండి 21 వరకు కార్పొరేటర్లను గెలుచుకోవడం ఓ సవాల్ గా మారింది. మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, మాజీ గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, డిప్యుటీ మేయర్ కుర్ర శివ కుమార్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి లు ఒక్కక్కోరిగా కార్పొరేటర్లను తమ వైపు మలుచుకోవడంలో వీరి వ్యూహాలు ఇక్కడ ఎంతగానో ఫలించాయి. ఇక్కడ దృడంగా ఉన్న జక్క వెంకట్ రెడ్డి ని మూలాలు కదపడం అంత ఈజీ కాదు. కానీ చివరకు కాంగ్రెస్ వ్యూహమే ఫలించింది. పీర్జాదిగూడ కాంగ్రెస్ వశం అయ్యింది. మేయర్ గా అమర్ సింగ్ నే సుదీర్ రెడ్డి ప్రకటించారు. రానున్న రోజులలో పీర్జాదిగూడలో జరిగిన అవినీతి ని మూలలతో బయటపెడతామని ప్రత్యేక నిధులతో కార్పొరేషన్ ను ముందుకు తీసుకుపోతామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అమర్ సింగ్.. కాబోయే పీర్జాదిగూడ మేయర్.. ఒక్కరోజైనా సరే తను పీర్జాదిగూడ మేయర్ గా కుర్చీలో కూర్చుంటానని గతంలో చెప్పిన మాట నెరవేరానుందని, నాలుగున్నర సంవత్సరాలగా పీర్జాదిగూడ చీకట్లో ఉండేదాని, నేటితో చీకటి రోజులు పోతాయని అన్నారు.త్వరలోనే పీర్జాదిగూడలో ఎక్కడ లేని విధంగా ఉన్న ఇంటి పన్నులు తగ్గిస్తానని, సమయం కొద్దిగానే ఉందికబట్టి ప్రజలకు నమ్మకం గా పాలనా అందిస్తానని తనకు అనుకూలంగా సపోర్ట్ చేసిన కార్పొరేటర్లకు, సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు. చివరివరకు పోరాడి ఓడిన జక్క వెంకట్ రెడ్డి. తనకంటూ ఓ ప్రత్యేకత, కార్పొరేషన్ కు ఓ గుర్తింపు తెచ్చిన జక్క వెంకట్ రెడ్డి చివరివరకు ఎన్ని మార్గాలు ఉన్న అన్ని ప్రయత్నాలు చేసి ఓడిపోయారు. తోటి కార్పొరేటర్లే తనకు కానివారయ్యారని నిరాశ వ్యక్తం చేశారు.



## సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల ను జయ ప్రదం చేయండి

తొర్రూర్ ఆగష్టు 09 వాయిస్ టూడే: గోల్కొండ కోట ను ఏలిన బహు జన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 374 వ జయంతి సందర్భం గా ఈ నెల 24 న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యం లో జరిగే జయంతి ఉత్సవాల లో ప్రతి ఒక్కరు పాల్గొని జయ ప్రదం చేయాలని జై గౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావుగౌడ్,గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ లు పిలుపు నిచ్చారు.శుక్రవారం డివిజన్ కేంద్రం లోని స్థానిక విశ్రాంతి భవనం లో పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల గోడ పత్రిక ను ఆవిష్కరించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,ఆ రోజుల లోనే స్వచ్ఛమైన సుపరి పాలన కొన సాగించి నేటి యువ తరాని కి స్ఫూర్తి నింపిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు.మొగల్ లకు వ్యతి రేకం గా పోరాడి సబ్బండ వర్గాల ను ఏకం చేసి ఢిల్లీ పాలకుల వెన్ను పూస లో వణుకు పుట్టించి గోల్కొండ కోట ను ఏలిన గొప్ప వ్యక్తి అని,నేటి తరాల కు పాపన్న గౌడ్ స్ఫూర్తి ఆదర్శ నీయమన్నారు.పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల లో గౌడ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.కార్యక్రమం లో గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్,గోపా మండల అధ్యక్షుడు,రాయిపల్లి.యాకయ్యగౌడ్,గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్,కౌండిన్య సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్,సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి కుమార్ గౌడ్,కంఠమహేశ్వర సహకార పరపతి సంఘ అధ్యక్షుడు నిమ్మల శేఖర్ గౌడ్,సంఘ నాయకులు నిమ్మల వెంకన్న గౌడ్,అన్నపురం వెంకన్నగౌడ్, బెల్లంకొండ దేవేందర్ గౌడ్,రావుల యాదగిరిగౌడ్,ఓం ప్రకాష్ గౌడ్,మోడెం సోమ నరసయ్యగౌడ్,చిరగాని.రమేష్,గౌడ్,పులి.ముత్తిలింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ప్రభుత్వ పాఠశాలలలో మండల స్థాయిలో పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యగ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.మండల స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు సన్మానం చేసి మెమొంటో అందజేసి సన్మానించారు.విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ ధనం పచ్చదనం ద్వారా పరిసరాల పరిశుభ్రత

### మొక్కల పెంపకం తో ప్రాణవాయువు లభిస్తుంది

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

సుల్తానాబాద్ , పెద్దపల్లి జిల్లా ఆగస్టు9(వాయిస్ టుడే) స్వచ్ఛదనం పచ్చదనం ద్వారా పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ కృషి చేయాలని అలాగే విధిగా మొక్కలు నాటితే ప్రాణవాయువు లభిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం ఐదవ రోజు కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి ర్యాలీ ని చైర్ పర్సన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు ఐదు నుండి తొమ్మిది వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై కాలనీలను శుభ్ర పరుస్తూ పిచ్చి మొక్కలను తొలగించి పండ్లు మొక్కలు పూల మొక్కలను నాటాలని అలాగే ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తడి పొడి చెత్తను వేరు చేసి కాలనీలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పడాలని అలాగే స్థానిక పాఠశాలలో కళాశాలలో శుభ్రత పాటిస్తూ తగిన జాగ్రత్తలు సూచనలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పూసాల రోడ్డు కి ఇరువైపులా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్,వార్డు కౌన్సిలర్లు మేనేజర్ అలిమోద్దీన్,గర్రెపల్లి పీహెచ్ సి సూపర్వైజర్ రోజా గవర్నమెంట్ జూనియర్ కళాశాల,శ్రీవాణి కళాశాల, కేరళ మోడల్ స్కూల్ విద్యార్థి ని విద్యార్థులు శ్రీవాణి కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్,వార్డు ఆఫీసర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అర్పిల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వారాహి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ , పెద్దపల్లి జిల్లాఆగస్టు9(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారహి ఫ్యామిలీ రెస్టారెంట్ ను శు క్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారహి ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు..



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశాలు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వచ్చే ఆగస్టు 15 న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం నాడు ఆయన జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలని, స్టేజ్, సీటింగ్, పి.ఎ.సిస్టమ్, త్రాగునీరు, పారిశుధ్య చర్యలు చేపట్టాలని,ముఖ్య అతిథి ప్రసంగం రూపొందించాలని, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,ఎన్.సి.సి. క్యాడెట్ మార్చ్ ఫాస్ట్ ఏర్పాట్లు, గ్రౌండ్ లో మెడికల్ టీమ్ తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే శకటాల ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలని ఆదేశించారు.జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, పోలీసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కాలుష్య రహిత వాహనాలను ప్రజలు వినియోగించాలి

### ఇల్లంతకుంటలో ఏ డి ఎం ఎస్ ఈ బైక్స్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంటబీకాలుష్య రహిత వాహనాలను ప్రజలు వినియోగించాలని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ,ముస్కాన్ పేట వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడిఎంఎస్ ఈ బైక్స్ శ్రీలక్ష్మి ఎంటర్ప్రైజెస్ వారి నూతన షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బ్యాటరీ బైక్స్ ల వినియోగం ఎక్కువగా ఉందని ,పెట్రోల్, డీజిల్ వాహనాలతో కాలుష్యం సంభవిస్తుందని, ఈ బైక్స్ ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు. వినియోగదారులు ఎక్కువ శాతం కాలుష్య నివారణ ఉన్న ఈ బైక్స్ ను వాడితే మానవ మనుగడకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ బైక్స్ షోరూం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని షోరూమ్ డైరెక్టర్లను కొనియాడారు. ఉట్కూరి వెంకటరమణారెడ్డి గుడిసె ఐలయ్య తో కలిసి రైడ్ చేశారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు ,మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ గ్రామంలో స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమంలో శుక్రవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ముందుగా వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. గ్రామం పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. గ్రామంలో సాగు తాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం క్లోరినేషన్ చేపట్టడం జరిగిందని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణ పట్ల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహం నాభిశిల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో శుక్రవారం రోజు పోచమ్మ తల్లి విగ్రహం,నాభిశిల ప్రతిష్ట మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన బీర్ల ఐలయ్య ని గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి స్వామివారి ఆశీర్వాదం అందజేశారు.ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే తన వంతు కర్తవ్యం: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం రోజు పర్యటించారు.ఈ సందర్భంగా ఆత్మకూరు మండలం రాయపల్లి గ్రామంలో గౌడ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఆత్మకూరు మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అదేవిధంగా వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. అనంతరం ఖప్రాయపల్లి గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు.ఆ తర్వాత సారగండ్ల గూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఆయా గ్రామల్లో స్వచ్ఛధనం,పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు,పారిశుధ్యపనులు గ్రామంలో సక్రమంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






## తల్లిపాలు అమృతంతో సమానం

సుల్తానాబాద్ , పెద్దపెల్లి జిల్లాఆగస్టు9(వాయిస్ టుడే) తల్లిపాలు అమృతంతో సమానం అని అంగన్ వాడీ టీచర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కాట్నపల్లి అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ముర్రుపాలు పట్టించడంతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తప్పనిసరిగా ప్రశాంతంగా పిల్లలకు పాటించాలని చూపించారు తల్లులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కనక లక్ష్మి, స్వప్న, ఏ ఎన్ఎం కవిత, ఆయాలు, ఆశా వర్కర్లు, తల్లులు చిన్నారులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌కు సన్మానం

వాయిస్ టుడే, కాజీపేట: గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయ శ్రీరజాలీ ని కాజీపేట ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు సన్మానించారు. శుక్రవారం ఐటిఐ కళాశాల ఆవరణలో మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిఐ కళాశాల ఆవరణలో మున్సిపాలిటీ సిబ్బంది పిచ్చిమొక్కలను తొలగించారు. దోమలు లేకుండా దోమల మందును పిచికారిచేశారు. అనంతరం ఐటిఐ కళాశాలను పరిశీలించిన కార్పొరేటర్ విజయ శ్రీ రజాలీ ఐటిఐ లో ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నంచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల నాలుగు నెలల నుండి జీతాలు పెండింగ్ - పట్టించుకోని హుజరాబాద్ సూపరిన్డెంట్

హుజూరాబాద్ ఆగస్టు 9 (వాయిస్ టుడే): హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలి,కార్మికుల పట్ల కొంత మంది సూపర్వైజర్లు వేధింపులు అరికట్టాలి.పీఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయాలి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని శుక్రవారం రోజు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ %డ%ఎంప్లాయిస్ యూనియన్ (టియుసిసి) సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ కో -ఆర్డినేషన్ (టియుసిసి) జాతీయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ %డ%ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి షానిటేషన్ పెసెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారని అన్నారు. ఆసుపత్రి సూపర్డెంట్, ఆర్ ఎమ్ గార్లకు జీతాలు గురించి ఫోన్ లో మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని విమర్శించారు. కార్మికులతో మాత్రం వెట్టిచాకిరీ చేపించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కార్మికులు డ్యూటీకి ఒక్క 15 నిముషాలు లెట్ గా వస్తే పని చేపించుకొని అప్సంట్ వేసి జీతం రు :500/-లు కట్ చేస్తున్నారని ఇదేక్కడి న్యాయం అని ప్రశ్నించారు. కార్మికులకు నెలకు 11వేలు జీతం ఇస్తూ 500లు ఇలా కట్ చేస్తారని




ప్రశ్నించారు. వైద్య అధికారులు స్పార్క్ కాంట్రాక్టర్ సంస్థ యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ప్రతి నెల 5 నుండి 10వ తేదీ కల్లా కార్మికుల జీతాలు వేస్తామని ఒప్పందం చేసుకున్న కాంట్రాక్టు సంస్థ యాజమాన్యం నాలుగు నెలలఫ్యామిలీ జీతాలు వేయడం లేదని ఆరోపించారు.

ప్రభుత్వ హాస్పటల్ సూపర్వైజర్లు కార్మికులను తీవ్రంగా వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కార్మికులను వేధింపులకు గురి చేసిన సూపర్వైజర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికుల పీఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలో జామచ్చేయాలని డిమాండ్ చేసారు. ఈస్ఐ సౌకర్యం కలిపించాలని అన్నారు. కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యోగం భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సమ్మెలో ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ హాస్పిటల్ నాయకులు జగన్, రాజయ్య, సదానందం, చంద్రమౌళి, స్వరూప, అనిత , హేమలత, రాధా,శ్యామల తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా చూడండి

**పండుగల హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టండి**

**బిజెపి నేతలు బాస సత్యనారాయణరావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



కరీంనగర్ ఆగష్టు 09(వాయిస్ టుడే )ప్రధాని మోదీ మన్ కి బాత్ సందర్భంగా ప్రతి ఇంటిపై “హర్ ఘర్ తిరంగా” జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈనెల 11 నుండి 15 వరకు తలపెట్టిన హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులంతా భాగస్వాములై విజయవంతం చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ టౌన్ వన్ బిజెపి ఇన్చార్జి , కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శు క్రవారం రోజున ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ మీద జాతీయ జెండాను ఎగురవేసి , సెల్ఫీ తీసుకొని హర్ గర్ తిరంగా. కామ్ లో అప్లోడ్ చేసి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారాన్ని చేపట్టాలన్నారు. ఈనెల 11 నుండి 15వ తేది వరకు హర్ ఘర్ స్థిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలన్నింటినీ ఒకటో పట్టణ బిజెపి శ్రేణులు అంతా సమిష్టి కృషితో విజయవంతం చేయాలన్నారు. దేశాన్ని ఒకటి చేసే ఈ అద్భుత కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై, దేశ ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులు అందరూ తగిన కృషి చేయాలన్నారు. ఈ కర్యక్రమం లో నరహరి లక్ష్మ రెడ్డి ,శివరాజ్,ఎన్నా%శీ% ప్రకాష్ ,జనపట్ల స్వామి,రాగి సత్యనారయణ ,చిట్టిబాబు,ఎడమ సత్యనారాయణ ,బిజేపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్,బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్,పొన్నాల రాము,చడ ఆనంద్,బత్తిని మహేష్ గౌడ్,అంజి,పైడి ప్రసాద్,బోయిని శ్రీనివాస్,చిగిరి రవి,తిరుమల రెడ్డి,నరేష్,బత్తిని నరేష్,రామన్ మరియు తదితరులు పాల్గొన్నారు..



# పెరుకపల్లే పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం..

**నాలుగు పాఠశాలల విద్యార్థులకు**

**నోట్ బుక్స్‌ను అందజేసిన మల్లేష్ యాదవ్**

**ముత్యాల మల్లేష్ యాదవ్ ను అభినందించిన గ్రామస్తులు**

సైదాపూర్ (వాయిస్ టుడే) :కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లిలో స్వచ్ఛదనం - పచ్చదనం ఐదు రోజుల ముగింపు సందర్భంగా శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామ కార్యదర్శి, ఆరోగ్యశాఖ వారు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని పరిసరాలను శుభ్రపరచి,నిలువ ఉన్న నీటిని తొలగించారు.అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల దొంత శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటుచేసి ప్రజలకు స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన కల్పించారు.అనంతరం పెరకపల్లే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని పెరుకపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల,గొల్లగూడెం ప్రాథమిక పాఠశాల,గొల్లగూడెం అంగన్వాడి పాఠశాల,శివరాంపల్లి, సర్వాయిపేట,ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు బహుకరించారు.పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు,ఆయా పాఠశాలలకు డిక్షనరులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ కమిటీ అధ్యక్షురాలు లక్కర్స్ పద్మ,గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్,ఏఎన్ ఎమ్ వరంద,తాజా మాజీ సర్పంచ్ బత్తుల కొమురయ్య,గొల్లగూడెం గ్రామపంచాయతీ మురళి,తాజా మాజీ ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, బోళ్ల శంకరయ్య,బుచ్చయ్య, పోతరాజు శ్రీనివాసులు, పోతరాజు ఈశ్వరయ్య, జక్కోజు బుచ్చయ్య,ఉపాధ్యాయులు అంజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, హై స్కూల్ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ బైక్ వాడటం వలన కాలుష్య నియత్రణ

**- ఎలక్ట్రికల్ బైక్ షోరూం**

**ప్రారంభించిన ప్రణవ్ బాబు**

జమ్మికుంట ఆగస్టు 9 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో జె ఎస్ -ఈ బైక్స్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు శుక్రవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్ ల వాడకం వల్ల అతి ప్రమాదకరమైన కాలుష్యాన్ని నివారించడానికి అవకాశం ఉంటుందని పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అందువల్ల వాహనదారులు ఎలక్ట్రిక్ బైక్ ల వైపు దృష్టి సారించవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బైకులను విరివిగా ప్రతి ఒక్కరు వాడినట్లయితే పెట్రోల్ డీజిల్ వంటి ఇబ్బందులు ఉండబోవని ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని నియంత్రించడానికి దోహద పడినట్లు అవుతుందని ప్రణవ్ అన్నారు. రానున్న రోజులలో హుజురాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లను




తయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశం ఉన్నట్లు షోరూం నిర్వాహకులు తనకు చెప్పారని ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే మన ప్రాంతానికి చెందిన ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక్క హుజరాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లకు సంబంధించిన ఎనిమిది డీలర్ షిప్ లు ఈ ప్రాంతానికే ఇవ్వబోతున్నట్లు నిర్వాహకులు తెలపడం ఆనందదాయకంగా ఉందని ప్రస్తుతానికి 8 మోడల్స్ అందుబాటులో ఉన్నట్లు వారు చెప్పారని నూతన టెక్నాలజీతో రూపొందించబడిన ఈ ఎలక్ట్రి క్ బైకులను ఒకే ఒక చార్జింగ్ తో రికార్డు స్థాయిలో 300 కిలోమీటర్ల వరకు ప్రయాణించే అవకాశం ఉండడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. మన హుజరాబాద్ కు సమీపంలోనే ఉన్నటువంటి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఈ షో రూమ్ కు సంబంధించిన హెడ్ ఆఫీస్ ను నెలకొల్పడం వల్ల అందరికీ ఉపయోగపడుతుందని ప్రణవ్, పేర్కొన్నారు తన చేతుల మీదుగా ఈ షోరూమ్ ను ప్రారంభింప చేయడం పట్ల ప్రొప్రైటర్లు జానీ, శంకర్, తిరుపతి తదితరులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. జమ్మికుంటలో నెలకొల్పిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను సందర్శించి అందుబాటులో ఉన్న ఎనిమిది మోడల్స్ లలో తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేయడానికి ముందుకు రావలసిందిగా ప్రణవ్ పిలుపునిచ్చారు. సందర్భంగా ఎలక్ట్రిక్ స్కూటీ నడిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

జమ్మికుంట ఆగస్టు 9 (వాయిస్ టుడే): బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన శుక్రవారం రోజు హర్ ఘర్ తిరంగ్ సన్నాహక సమవేశం జమ్మికుంట లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు (రేపటి నుండి) ఈనెల 10వ తేది నుండి 15వ తేది వరకు రాష్ట్ర పార్టీ పలు కార్యక్రమాలను ఇవ్వడం జరిగిందని, వాటన్నింటిని కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ, స్వాతంత్ర ఉద్యమ కారుల చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా, స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విధంగా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని సంపత్ రావు సూచించారు. బిజెపి కార్యకర్తలు (హర్ ఘర్ తీరంగ్) ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరేసే విధంగా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, మోత స్వామి, ఇటుకల స్వరూప, అప్ప మధు, రాజేష్ ఠాకూర్, కైలాస కోటి గణేష్,కొండ్లే నగేష్, రాకేష్ ఠాగూర్, బలుసుకురి రాజేష్, బురుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గరేపల్లి నిరూప రాణి, ఉడుగుల రవికుమార్, శనిగరపు రవి, యనమనగండ్ల రామస్వామి, మేకల సుధాకర్ రెడ్డి, కుంభాల వెంకటరాజం, బద్రి , శ్రీవర్తి ప్రవీణ్, ఆవంచ వెంకటేష్, యంసాని సమ్మయ్య, మంతిని అశోక్, నాగపురి విజయ్ ,ముకుంద సుధాకర్, ఏ సృజన, కనుమల్ల లక్ష్మి, మైస భాగ్య తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డే పోచమ్మ పార్దేవ దేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ప్రభు

జమ్మికుంట ఆగస్టు 9 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన 95 సంవత్సరాల వృద్దురాలు దొడ్డే పోచమ్మ నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త అంబ్లాల ప్రభాకర్ (ప్రభు) శుక్రవారం దొడ్డె పోచమ్మ పార్దేవ దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రీయలలో పాల్గొని పాడే మోశారు. ఈ కార్ర్యమంలో అంబాల రజనీ కాంత్, కొలుగూరి రమేష్, శ్రీనివాస్ కిరణ్, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా స్వచ్ఛదనం- పచ్చదనం

జమ్మికుంట ఆగస్టు 9 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒకరు విధిగా వారి ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి, పరిరక్షించి, పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే గా నిర్వహించి, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న చోట తోక పురుగులు తయారు అయి వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా దోమలు వృద్ధి చెందుతాయి అని, ఈ దోమలు మధ్యాహ్నాం కుట్టడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు వస్తాయని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బాయ్స్ హై స్కూల్ లో 320 మొక్కలు నాటినారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, కౌన్సిలర్లు, పొనగంటి రాము, దయ్యాల శ్రీనివాస్, మరపల్లి బిక్షపతి, రావికంటి రాజు, పాతకాల రమేష్, కుతడి రాజయ్య, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్స్, మెప్మా సి ఎల్ ఆర్పీలు, ఏఎన్ఎంలు, ఆర్పీలు, ఆశ వర్వర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఓబీసీ మహా ధర్నాలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు



కరీంనగర్ ఆగస్టు 09(వాయిస్ టుడే )ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ఓబీసీ మహా ధర్నా లో కరీంనగర్ నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ లు పాల్గొన్నారు. శుక్రవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమం లో జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బీసీ కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.బీసీ జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని విన్నవించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా బిల్లు లో బీసీ మహిళా వాటా స్పష్టంగా చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలో జంతువుల లెక్కలు తేల్చాలని కేంద్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని కానీ ఎన్నో సంవత్సరాలుగా బీసీల జనగణన చేపట్టాలని డిమాండ ను పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు.



## పక్కా ప్రణాళికతో ఊరంతా పరిశుభ్రం

భీమదేవరపల్లి వాయిస్ టుడే ఆగస్టు 09 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామాల్లో డ్రైడే పాటిస్తూ నిల్వ ఉన్న నీటిని తొలగించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. పంచాయితీ ఆఫీసులో పొడిదినంగా పాటించడంతో పాటు ప్రతి ఇంటిలో డ్రైడేను తప్పకుండా అమలు చేసేలా సూచనలు చేసారు. వైద్య సిబ్బందితో కలిసి దోమల నివారణ చర్యలు, గ్రామీణులు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలను వివరించారు. నాలుగురోజుల ప్రణాళికలో పాఠశాల, ఆంగన్వాడీ కేంద్రం, దేవాలయాలు తదితర ప్రాంతాలలో చెత్త చెదారం తొలగించి పరిశుభ్రపరిచారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే దుష్ప్రభావలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వీధులు, బహిరంగ ప్రదేశాలలో ఉన్న చెత్తాచెదారం తొలగించారు. పక్కా ప్రణాళికతో ఊరంగా పరిశుభ్రం చేసామని పంచాయితీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబర్ రేణికుంట్ల పిలిప్, పంచాయితీ సిబ్బంది చిట్యాల వెంకటమ్మ, వీరమ్మ, గ్రామస్తులు యాకుబ్ నద్దునూరి దుర్గయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

వరంగల్ ఆగష్టు 09 (వాయిస్ టుడే) చైన్ స్నాచింగ్ పాల్పడుతునన్న నలుగురు నిందుతులను మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేశారు మట్టెవాడ ఏసీపీ నందిరామ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం భూపాల్ పల్లి జిల్లా కు చెందిన బొల్లా అనిల్, మహమ్మద్ బసిత్, మహమ్మద్ షారుక్ ఖాన్, మహమ్మద్ షాయబ్ ఖాన్ నలుగురు నిందితులు గతం లో అనేక నేరలు చేసి జల్సా లకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశం తో ఒక టీమ్ గా ఏర్పడి చైన్ స్నాచింగ్ ల కు పాల్పడితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చాన్న ఉద్దేశం తో వరంగల్, హన్మకొండ లో రెక్కి నిర్వహించుకొని వరంగల్ కొత్త వాడ ఏరియా కు చెందిన వడ్ల కొండ వనజ అనే మహిళా తన కూతురు యం జి యం అస్పటల్ కు వెళ్ళుతుండగా అదును చూసి ఆమె మేడలో గల రెండు తులాల చైన్ ను లాక్కొని పారిపోయినారు భాధితురాలు వనజ పిర్యాదు మేరకు వెంటనే మట్టెవాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన మటువాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై విట్టల్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో మరియు స్థానిక సమాచారంతో చాకచక్యంగా నిందితులను గుర్తించి శుక్రవారం నాడు ములుగు క్రాస్ వద్ద పై నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి నుండి స్నాచింగ్ చేసిన లక్ష యాభై వేల విలువ గల రెండు తులాల బంగారు పుస్తెలతాడు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందుతులపై గతం లో భూపాలపల్లి, విశాఖపట్నం, పరకాల, ఇంతేజర్ గంజ్ పోలీస్ స్టేషన్ లలో కేసు లు ఉన్నాయని,నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభను కనబరిచిన మట్టేవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, ,సి సి ఎస్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, భూపాల్ పల్లి . ఇన్స్పెక్టర్ నరేష్ బూపాలపల్లీ, అండ్ టీం, మట్టేవాడ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ విట్టల్, మరియు సిబ్బంది కానిస్టేబుల్ లు హరి కాంత్, విజయ్ కాంత్, అలీ, రాజేందర్, మధుసూదన్, ప్రసాద్, తిరుపతయ్య హోంగార్డ్ ఆఫీసర్ నాగేశ్వరరావు మరియు జమ్మికుంట పోలీసులను సెంట్రల్ జోన్ డి సి పి షేక్ సలీమా, ఏ సి పి నందిరామ్ నాయక్ లు అభినందించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చైన్ స్నాచింగ్ కు పాల్పడే నిందితులు ఎంతటి వారైనా పోలీసుల నుండి తప్పించుకోలేరని నేరాలు పాల్పడిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. అలాగే ప్రజలు ఆభరణాలు దరించి బయటకు వెళ్ళే సమయంలో బంగారం కనిపించకుండా తగు జాగ్రతలు పాటించాలి అలాగే నిర్మానుష్య ప్రదేశం లేదా వెలుతురూ లేని ప్రదేశం లలో వెళ్ళినప్పుడు, ఎవరినైనా తోడుగా తెసుకపోవడం మంచిదనీ తెలిపారు





# కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్

కరీంనగర్ ఆగష్టు 09(వాయిస్ టుడే )తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సి.ఎం.ఆర్. గ్రూప్ తమ 32వ షాపింగ్ మాల్ను మార్కెట్ రోడ్, కరీంనగర్‌లో భూంరెడ్డి హాస్పిటల్స్ డా. భూంరెడ్డిచే ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. సి.ఎం.ఆర్ ఫౌండర్ & చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ... తమ సంస్థను గత 40 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ మాయొక్క 32వ షోరూమును కరీంనగర్లో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్ లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్ లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం.ఆర్ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సి.ఎం.ఆర్ అందిస్తుందన్నారు. సి.ఎం.ఆర్. మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ... తన 32వ షోరూంను కరీంనగర్ లో ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్ అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. ప్రముఖ సినీతారలు కుమారి పాయల్ రాజ్పుత్ మరియు కుమారి సంయుక్త మీనన్ జ్యోతిప్రజ్వలన చేసి అన్ని సెక్షన్లు తిరుగుతూ షోరూంలో ఉన్న అన్నిరకాల డిజైన్లు పరిశీలించారు. సి.ఎం.ఆర్ గత 40 సంవత్సరాలుగా



వస్త్ర వ్యాపార రంగంలో క్వాలిటీకి, డిజైన్స్కు ప్రత్యేకత నిస్తూ తెలుగురాష్ట్రాలలో అగ్రగామిగా నిలిచింది. సిఎంఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ అని కొనియాడారు, తమ ఫ్యాన్స్ను ఆటపాటలతో డ్యాన్సులతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో చలిమెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ చలిమెడ లక్ష్మీ నరసింహరావు, డా. భూంరెడ్డి హాస్పిటల్స్ డా. వి. సూర్యనారాయణ రెడ్డి, డా. వి.రమాదేవి, మొదటి ఆర్యవైశ్య ప్రెసిడెంట్, కొనుగోలుదారు చిదుర సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో ఘనంగా నాగుల పంచమి

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: నాగుల పంచమి పురస్కరించుకొని యాదగిరిగుట్ట గుండ్లపల్లి సమీపంలో పాము పుట్టల వద్ద మహిళలు పెద్ద ఎత్తున బారులు తీరి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తొలి శ్రావణ శుక్రవారం నాగుల పంచమి ఓకే రోజూ రావడంతో ఈ రోజు ప్రత్యేకం అని తెలిపారు.నాగుల పంచమి రోజు పుట్టలో పాలు పోసి,నాగుల దేవునికి నైవేద్యం పెట్టారు.ఆడపడుచులు వాయినాలు ఇచ్చి కున్నారు. పూజలు చేస్తే అంతా మంచి జరుగుతుందని మహిళలు పేర్కొన్నారు. కొండ పైకి వెళ్లే దారిలో నాగదేవత నాగుల పుట్ట, పాత గుడ్లపల్లి లో నాగుల పుట్ట లో పలు పోసి మహిళలు ప్రత్యేక పూజలు చేసి మంచి జరగాలని నాగ దేవత ను వేడుకున్నారు.

## మేయర్‌ను కలిసిన బల్దియాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగస్టు 09 సాధారణ బదలీలలో భాగంగా జిడబ్ల్యూ ఎంసీ కార్యాలయానికి బదిలీ వచ్చి సోమవారం నాడు భాద్యతలు స్వీకరించిన పలు విభాగాల అధికారులు బాధ్యతలు చేపట్టినారు.భాద్యతలు చేపట్టిన వారిలో బల్దియా అదనపు కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిసి పి రవీందర్ రాడికార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ హేమ భాను అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ప్రతిభ ఉన్నారు. ఈ సందర్బంగా శుక్రవారం ప్రధాన కార్యాలయం లో నగర మేయర్ గుండు సుధారాణి నీ మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు మేయర్ శు భాకాంక్షలు తెలియజేశారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్‌గా అంగన్వాడీ కేంద్రాలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఆగష్టు 09(వాయిస్ టుడే )అంగన్వాడీ కేంద్రాలు ప్రీ ప్రైమరీ స్కూల్లుగా మారి విద్యతో పాటు ఆరోగ్యాన్ని అందించనున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. శుక్రవారం తీగల గుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శుక్రవారం సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ప్లే స్కూలుగా అంగన్వాడి కేంద్రాలు మారి పిల్లలకు విద్యతోపాటు చక్కటి ఆరోగ్యాన్ని అందించనున్నాయని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని. మహిళల శారీరక, మానసిక సమస్యల పరిష్కార వేదికలుగా అంగన్వాడీ కేంద్రాలు మారాయన్నారు. పిల్లల శారీరక మానసిక అభివృద్ధి పరమావధిగా సేవలందిస్తున్న అంగన్వాడీలకు తమ పిల్లలను తప్పక పంపించాలని కోరారు. తమ రక్తాన్ని పాలుగా మార్చి పిల్లలకు అందిస్తున్న మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే వారి కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. మహిళలు మొదటగా మీ ఆరోగ్యం గురించిన విషయాలను కొంతైనా మీరు తెలుసుకొని ఉండాలని. ఐరన్ ఫోలిక్ మాత్రాలను పిల్లలు పుట్టిన తర్వాత కూడా వాడాలని, మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే దిశగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని. ఈ కార్యక్రమం ద్వారా



పాఠశాల స్థాయి నుండి గృహిణి వరకు అందరు మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏదైనా జబ్బు చేసినప్పుడు ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే వారు మిమ్మల్ని ఓ ఏటీఎం మిషన్ల మాత్రమే చూస్తారని, అదే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే అక్కడి సిబ్బంది మిమ్మల్ని పేషెంట్లుగా చూసి వ్యాధులను పూర్తిగా నయం చేస్తారన్నారు. గర్భిణి మహిళ ఏ ఎన్ సి లో చెక్ చేసుకోవడం తో పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవాలని, గర్భిణి గా ఉన్నప్పటినుండి ప్రసవం వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం ద్వారా అబ్బాయి పుడితే 12 వేలు, అమ్మాయి పుడితే 13 వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మొదటి శ్రావణ శు క్రవారం సందర్భంగా సంక్షేమ శాఖ అధికారులు కలెక్టర్ కు వాయినంఇవ్వగా అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. చివరగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి మాట్లాడారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి సుజాత, తీగలగుంటపల్లి ఏరియా కార్పొరేటర్ శ్రీనివాస్, అర్బన్ ఇంచార్జి సీడీపీఓ రమ, పోషణ అభియాన్ డీసీ నాగరాజు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 డీసీ సంపత్, మిషన్ శక్తి శ్రీలత, సఖీ లక్ష్మి హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సన మెడికల్ ఆఫీసర్ లావణ్య అంగన్వాడీ సూపర్ వైసర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉంది:ఎమ్మెల్యే కే.ఆర్

## రెండు వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినాం: కలెక్టర్



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ప్రస్తుత పరిస్థితుల్లో చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని.. అందుకే ప్రతి ఒక్కరూ భాద్యతాయుతంగా మొక్కలు నాటాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫిల్టర్ బెడ్ వద్ద రోడ్డు డివైడర్ మధ్యలో మేయర్, కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ లు విద్యార్థులు, మహిళలతో కలిసి మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ చెట్లతోనే స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కాలుష్యం ఎక్కువైపోతున్న ఈ రోజుల్లో కాలుష్య నివారణకు తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు. పలు రాష్ట్రాలలో నూతన నివాస గృహాలను నిర్మించుకోవాలంటే ముందుగా చెట్లను పెంచాలనే నిబంధనలు ఉన్నాయని అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో కూడా ఇలాంటి నిబంధనలు తీసుకురావాలని సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు.

గ్రామాలు, పట్టణాలు పచ్చదనం పరిశుభ్రతతో నిండి ఉండేలా స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, విద్యార్థుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండు వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు కూడా భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక కార్పొరేటర్ సునీల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, స్థానిక డివిజన్ నాయకురాలు తాళ్లపెల్లి అనిత, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి కేకే

### పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన కేకే

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 9) కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీ ఆర్ ఎస్ నాయకుడు కనుకుంట్ల శ్రీనివాస్ ( కేకే) మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షం లో శుక్రవారం కాంగ్రెస్ క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న కనుకుంట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీలో కలకలం రేపు తుంది. జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కనుకుంట్ల శ్రీనివాస్ తో పాటు ఆయన అనుచరులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. పార్టీలో జాయిన్ అయిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ మోర రూప, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ కనుకుంట్ల పార్వతి, పోస్ట్ ఆఫీస్ వాసు, మాజీ బీ ఆర్ ఎస్ మహిళా టౌన్ ప్రెసిడెంట్ గాయత్రి, బొల్లోజు మోహనా చారి, మున్నా, ఈశ్వర్ , కొసన సంధ్య, కనుకుంట్ల మల్లేశ్వరి, గుడివాడ రాము, ఆదిలక్ష్మి,సంగీత్,చింటూ, త్రిమూర్తులు,కనుకుంట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు..



## బదిలీపై వెళ్తున్న వైద్యాధికారి డాక్టర్ ఉషకి ఘన సన్మానం

రామకృష్ణాపూర్ ఆగస్టు 9 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ లో అదనపు ముఖ్య వైద్యాధికారి డాక్టర్ ఉష (ఎ సి ఎం ఓ) పదోన్నతి పై ప్రధాన ఆసుపత్రి కొత్తగూడెం వెళ్తున్న సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైద, ఆర్కే.పి సి హెచ్ పి ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ ఎస్.ఎన్ బట్టు, ఏరియా హాస్పిటల్ అసిస్టెంట్ సెక్రటరీ జి రఘు, ఏరియా హాస్పిటల్ ట్రెజరర్ కే వై ప్రసాద్, యూనియన్ డెలిగేట్ మహేష్, హ్యందవి, మౌనిక ఏరియా హాస్పిటల్ ఆర్కేపి సి హెచ్ పి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 64వ ఆవిర్భావ దినోత్సవం

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 10 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి మంత్రి ఆదేశాల మేరకు హుస్నాబాద్ పట్టణ మరియు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నమనేని విద్యాసాగర్ హుస్నాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండపర్తి నగేష్ మండల జనరల్ సెక్రెటరీ మారుపాక గణేష్ ఎన్ఎస్ఈఐ నాయకులు పచ్చిమట్ల రాకేష్ కూన విశ్వతేజ త్రిమూర్తి సమీర్ పవన్ రాకేష్ వెంకట్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్బుజ కాయ మీద అద్భుత నాగుల పంచమి చిత్రం

### చిత్రించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు



వాయిస్ టుడే ఆగస్టు 9 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతనంగా కర్బుజ కాయ మీద శివలింగం, త్రిశూలం, నాగ దేవత చిత్రాలను అత్య అద్భుతంగా చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మహిళలు ఉదయమే భక్తి శ్రద్దలతో గుడికి వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించు కుంటారు. శ్రావణమాసం అంతా కూడ భక్తులు భగవన్నామ స్మరణలో గడుపుతారన్నారు. గత సంవత్సరం అవాలతో చిత్రించానన్నాడు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్ విజయవంతం చేయాలి

### ప్రతీ ఇంటి పై జాతీయ జెండా ఎగురవేదం

### 11 నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్

### -బిజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి




వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ప్రధాని నరేంద్ర మోదీ జూలై 2024లో "మన్ కీ బాత్" 112వ ఎడిషన్‌లో "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమాన్ని జాతీయ పండుగగా జరుపుకోవాలని ఇచ్చిన పిలుపులో భాగంగా భారతీయ జనతా పార్టీ "హర్ ఘర్ తిరంగ" ప్రచారాన్ని దేశ ప్రజలతో కలిసి ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటుంది అని బిజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి గారు గుర్తుచేశారు. బిజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు తలపెట్టిన హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి ప్రజలకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని శుక్రవారం జిల్లా బిజేపీ కార్యాలయంలో రావు పద్మ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 14వరకు తిరంగా యాత్ర చేపట్టాలన్నారు. 13 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆగస్టు 12 నుంచి 14వరకు మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం జరపాలని, ఆగస్టు 13 నుంచి 15వరకు అమరవీరుల స్మారక చిహ్నాల వద్ద పుష్పాంజలి ఘటించాలని వివరించారు. ఈ సమావేశంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ పెసరు విజయచందెర్ రెడ్డి, డాక్టర్ కాళీప్రసాద్, గురుమూర్తి శివకుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, ఆర్పీ జయంత్ లాల్, నియోజకవర్గ కన్వీనర్లు కందగట్ల సత్యనారాయణ, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ చందుపట్ల రాజిరెడ్డి, జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జువ్వాడి నర్సింగ రావు, మాచర్ల కుమారస్వామి, తోపుచర్ల అర్చన, గుండెకారి కోటేశ్వర్, బొల్లేపల్లి మహేష్ గౌడ్, తీగల భారత్ గౌడ్, రత్న లక్ష్మి, ఉష, సంపత్ రెడ్డి, శ్రీనివాస్,వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ( వాయిస్ టుడే) ఆగష్టు 09: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జండా వందన కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇతర అతిధులకు వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ లో రైన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన సాధించిన ప్రగతిని చాటి చెప్పాలా ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారి ను ఆదేశించారు. అంబులెన్స్ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయా శాఖలలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జెడ్ పి, సిఈ ఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జి డబ్ల్యూ ఏంసి ఆధ్వర్యంలో వన మహోత్సవం

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 09: స్వచ్ఛదనం- పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమం లో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ పరిధిలోనీ 15, వ డివిజన్ రెడ్డి పాలెం రుద్రమదేవి కూడలి లో సామూహికంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఏమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, కార్పొరేటర్ మనోహర్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## బి.సి ల సత్యాగ్రహ దీక్షకు భారీగా తరలిరండి

### బి.సి ల రిజర్వేషన్ కోసం కలిసి పోరాడదాం

### మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: బి.సి ల కుల జన గణన, స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కలిసి పోరాడదామని మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. "జాతీయ ఓబీసీ మరియు ప్రజా సంఘాల జేఏసీ" ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ లో బి.సి నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వినయ్ భాస్కర్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద శనివారం రోజున నిర్వహించనున్న బి.సి ల సత్యాగ్రహ దీక్షకు బి.సి లు పెద్ద ఎత్తున తరలి రావాలని వినయ్ భాస్కర్ కోరారు. దానిలో భాగంగా బి.సి ల సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలుపుతూ బి.సి సంఘాల నాయకులు, వివిధ బి.సి కుల సంఘ నాయకులు, బి.సి లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి.సి హక్కుల కోసం పోరాడాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, బి.సి నాయకులు పులి రజినీకాంత్, తాడిశెట్టి క్రాంతికుమార్, బుద్దె వెంకన్న, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, శరత్ చంద్ర, గొల్లపెల్లి వీరస్వామి, గంద్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంతాచారి, కొక్కిస్ సతీష్, రాకేష్, నరేందర్, వినోద్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 10 హుస్నాబాద్ నియోజకవర్గం: కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో సైదాపూర్ మండలంలోని అనగోని లక్ష్మీ మరియు లక్ష్మయ్య కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు పరామర్శించి వారి కుటుంబాలకు మానసిక ధైర్యం ఇచ్చారు వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి అన్ని రకాల సహాయ సహకారాలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 10 ఆగస్టు 2024



## ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కి ద్వారం ఏర్పాటు చేసిన ఖాసీం బాబు

ముదిగొండ మండలం ఆగస్ట్ 9 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ సుమారు 35 సంవత్సరాల నాటిది కావడంతో వర్షానికి మొత్తం పగుళ్లు వచ్చి శిథిలావస్థలోకి చేరి నెర్రలు పారి పగిలిపోయి పూర్తిగా ధ్వంసం అయ్యి ద్వారం లేకపోవడంతో ఈ విషయాన్ని పెద్దపొంగు శ్రీకాంత్ సమాజ సేవకులు మహ్మద్ ఖాసీం బాబు దృష్టికి తీసుకువెళ్ళడంతో వెంటనే స్పందించి ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి ద్వారం ఏర్పాటు చేసి తలుపులు పెడుతున్నట్లు ఖాసీం బాబు తెలిపారు. అలాగే దీనికి దగ్గర ఉండి పని చేయించి పూర్తి సహాయ సహకారాలు అందించిన మాజీ సర్పంచ్ వెలుటూరి మైసయ్య, పల్లెపొంగు రవి,క్రాంతి,ఉదయ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఖాసీం బాబు ఈ సందర్భంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ పై ప్రత్యేక దృష్టి సారించిన ఖాసీం బాబు కి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు.

## పేరుకే స్మార్ట్ సిటీ పని మాత్రం శూన్యం

### పురపాలక సంఘంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వారు తీరులో మార్పు రావడం లేదు





వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 10 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పురపాలక సంఘం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా వారు తీరులో మార్పు రావడం లేదు అసలు పురపాలక సంఘం పరిధిలో సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించిన ఎక్కడ వేసింది అక్కడే ఉన్నట్టుగా అన్న చందంగా ఉంది పట్టణంలోని డిపో వెనుక కాలనీలో కాలువల్లో చెట్లు పేరుకుపోయి ఉన్నా రోడ్ల వెంట గడ్డి మొలిచిన రహదారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురైనా కూడా అధికారులు పట్టించుకోవడం లేదు రోడ్లపై చెత్త వేస్తున్న కూడా కనీసం మందలింపు లేదు అసలు అధికారులు పనిచేస్తున్నారా లేదా అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది ఇకనైనా అధికారులు మేల్కొని పట్టణంలోని డిపో వెనకాల గల రోడ్డు మరియు మురికాలు వల్ల మరమ్మత్తులు గడ్డి చెట్లను తొలగించాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.



## యు టి ఎఫ్ సభ్యత్వం నమోదు

కోదాడ ,ఆగస్టు 9(వాయిస్ టుడే ప్రతినిధి.) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మేళ్లచెరువు మండల కమిటీ ఆధ్వర్యంలో మెంబర్షిప్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఎలను వెంటనే విడుదల చేయాలనీ, పి ఆర్ సి ను వెంటనే ప్రకటించాలనీ, 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు తక్షణమే న్యాయం చేయాలనీ సిబ్బందిని వ రెగ్యులరైజ్డ్ చేస్తూ టైం స్కెల్ ప్రకటించాలనీ బదిలీ అయిన ప్రతి ఉపాధ్యాయిని రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లాకార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలి . అలాగే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ప్రాథమిక స్థాయి పాఠశాలలోనే వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలి. హెల్త్ కార్డులు అన్ని రకాల కార్పొరేట్ హాస్పటల్లో చెల్లుబాటు అయ్యే విధంగానిబంధనలు మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండల అధ్యక్షులు ఎస్.కె దస్తగిరి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేణుగోపాల్, నాగేశ్వరరావు, వీరస్వామి, సుధాకర్, ఆంజనేయులు, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన




కోదాడ ,ఆగస్టు 9(వాయిస్ టుడే ప్రతినిధి క్విట్ ఇండియా డే సందర్భంగా కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెటను వ్యతిరేకిస్తూ ఎస్ కేఎం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో నిరసన కార్యక్రమం లో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరావు సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ గంట నాగరాజు శరభంద రెడ్డి వెంకన్న రాంబాబు వీరబాబు ఉపేందర్ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పు మాదిగ అమరవీరులకు అంకితం

**సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం..**

**వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు మంచి రోజులు**

**– వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగజాతి అమరవీరులకు అంకితం అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తాను స్వాగతిస్తున్నానని ఎంపీ కావ్య అన్నారు. దేశరాజధాని ఢిల్లీ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు మాదిగ అమరవీరులకు అంకితం కృతజ్ఞత సభ' కు ముఖ్యఅతిథిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కావ్య మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణకు మాదిగ, మాదిగ ఉప కులాల న్యాయమైన పోరాటానికి సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందన్నారు. దీంతో విద్య, ఉద్యోగాలలో అవకాశాలు పెరుగుతాయని తెలియజేసారు. వర్గీకరణకు జరిపిన పోరాటంలో అసువులు బాసిన వారికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎంపీ డా.కావ్య నివాళులర్పించారు. వర్గీకరణతోనే మాదిగలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశముందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు ఎంపీ గా ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు మాదిగ, మాదిగ ఉపకులాల భవిష్యత్తుకు తొలిమెట్టుగా భావించి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పార్లమెంట్ లో ఎస్సీ ఉపకులానికి చెందిన మహిళ ఎంపీ ని నేను అని గర్వంగా చెప్పానన్నారు. వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలు మంచి రోజులు మొదలయ్యాయని ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్, కోండ్ర శంకర్, యాదగిరి, శ్రీనివాస్, పులిజాల గెల్వయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పరిపూర్ణమైన కమ్యూనిస్టుగా జీవించిన బిక్కి పుల్లయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు**

సూర్యాపేట/నూతనకల్: ఆగస్టు 9 వాయిస్ టుడే ప్రతినిధి) తన జీవితంలో పరిపూర్ణమైన కమ్యూనిస్టుగా జీవించిన బిక్కి పుల్లయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బిక్కి పుల్లయ్య అంతిమ యాత్రలో పాల్గొని గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చిల్పకుంట్ల గ్రామంలో సామాన్య గీత కార్మిక కుటుంబంలో పుట్టిన బిక్కి పుల్లయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసంపని చేశారని అన్నారు.చదువు, సంధ్య లేకున్నాపార్టీ నిర్ణయాలను,విధానాలనుతూచా తప్పకుండాఅమలు చేశారని అన్నారు.ఎన్ని నిర్బంధాలు వచ్చిన, ఆటంకాలు వచ్చిన నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారని అన్నారు. శిల్పకుంట్ల గ్రామంలో శత్రువుల దాడులను ఎదుర్కొని గ్రామంలో ఎర్ర జెండాను నిలబెట్టడంలో పుల్లయ్య ప్రముఖ పాత్ర పోషించారనిగుర్తు చేశారు.పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సిపిఎం వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడినత్యాగశీలి బిక్కి పుల్లయ్య అన్నారు.వృద్ధాప్యంలోనూచురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూవారి కుటుంబాన్నికుమారులను,బిడ్డలను, అల్లులను ఉద్యమానికి అంకితం చేశారని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నీతి, నిజాయితీగా పనిచేస్తూగ్రామంలో వచ్చినప్రజా సమస్యలనునిక్కచ్చిగా మాట్లాడివాటిని సామరస్యంగాపరిష్కరించడంలోబిక్కి పుల్లయ్య కృషి మరువలేనిదని అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లోతాను నమ్మిన సిద్ధాంతానికినిలబడికడదాకా కమ్యూనిస్టు యోధుడుగానిలబడిఆ గ్రామ ప్రజల మనసులను చురగున్నమంచి వ్యక్తిత్వం కలిగిన మహనీయుడు పుల్లయ్య అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎర్ర జెండా వారసత్వాన్ని కొనసాగించాలనిపిలుపునిచ్చారు.అనంతరం గ్రామంలోపెద్ద ఎత్తున కవులు కళాకారులు, డప్పు చప్పులతోఅంతిమయాత్ర నిర్వహించారు. ఈ అంతిమయాత్రలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా కట్టుకున్నాయి. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగినఈ సంతాప సభలోసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలుమల్లు లక్ష్మి,సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునెమ్మది వెంకటేశ్వర్లు,కొలిశెట్టియాదగిరిరావు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం,బుర్ర శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు బొజ్జ శ్రీనివాస్,తొట్ల లింగయ్య,గజ్జలశ్రీనివాస్ రెడ్డి,అల్లిపురం సంజీవరెడ్డి, బత్తుల సుధాకర్ బి క్కీ పుల్లయ్య కుమారులుగురువయ్య, ఓంకార్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులుతో పాటువందలాదిమంది కార్యకర్తలుపాల్గొన్నారు.

## రైతురుణమాఫీ నియోజకవర్గ రైతులతో కడియం సమీక్ష

**రైతు సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా చర్యలు**

**– ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: రైతు రుణమాఫీలో పలు కారణాలతో చెల్లింపులు జరుగని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి రైతులతో శాసనసభ్యులు కడియం శ్రీహరి, బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులతో జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మూడో విడత రుణమాఫీ లోపే రైతు సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, చెరువులోని శిఖం భూములకు కూడా బౌండరీలు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించ తలపెట్టినందున అధికారులు అందుకు అనువైన స్థలాలను గుర్తించాలని.. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భవనాలకు స్థలాలను కేటాయింపు చేయాలన్నారు. స్టేషన్ ఘనాపూర్ మండల కేంద్రంలో పార్కు, మోడల్ మార్కెట్ నిర్మాణాలకు స్థలం కేటాయించాలన్నారు. కోర్టు కేసులలో ఉన్న భూముల సమస్యలను కూడా పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. ఈ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ మరియు స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన కల్లు గీత కార్మికులు రాతలు మారటం లేదు

**కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఏ లుగూరి గోవిందు గోవిందు మడ్డి అంజిబాబు.**

సూర్యాపేట , ఆగస్టు9 (వాయిస్ టుడేప్రతినిధి). ప్రజా సంఘాల భవనంలో మాట్లాడుతూ జిల్లాలో 28 వేల మంది గీత కార్మికులు బతుకుదెరువు కోసం వృత్తిలో ప్రమాదాలు జరుగుతాయని తెలిసి కూడా ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని తాళ్లు ఎక్కుతున్నారు. ఇటీవల సూర్యపేట జిల్లా కోదాడ మండలం ముకుందాపురం గ్రామం లో గీత కార్మికుడు దేశగాని వెంకటేశం గౌడ్ ఆర్థిక ఇబ్బందులతో తాడిచెట్టు పైనే ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనను కిందికి దింపాలని అక్కడ ఉన్న మరో గీత కార్మికుడు జూలు నాగార్జున గౌడ్ చెట్టు ఎక్కుతుండగా వెంకటేశం పైనుంచి తెగిపడి అమాంతం ఇతనిపై పడడంతో ఇద్దరూ కింద కుప్పకూలిపోయారు.(ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది)

నాగార్జున గౌడ్ కి మెడ, చాతి పైన బలమైన గాయాలు తగిలాయి. కోదాడ ప్రభుత్వ హాస్పటల్ వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ లోని సుప్రజ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. ఎవరి స్వార్థం వాళ్లు చూసుకుంటున్న ఈ రోజుల్లో




తోటి గీత కార్మికున్ని రక్షించడం కోసం ధైర్య సాహసాలు చేసిన కీర్తి నర్సయ్య నాగార్జున గౌడ్ ని కనీసం పరామర్శించడానికి కూడా సంబంధిత ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు తీరిక లేదా ?లి గీత కార్మికుల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత వారికి లేదా అని అడుగుతున్నాము. రోడ్ల వెంటనో అక్కడక్కడ ఎన్నెన్నో చిన్నచిన్న ప్రమాదం జరుగుతే వెంటనే అక్కడికి పోయి వారిని పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చి వస్తారు కనీసం ఆ కనికరం మా గీతన్నల మీద లేకుండా పోతుంది ఇప్పటికీ సంవత్సరం దాటిన ఎంతోమంది గీత కార్మికులు ప్రమాదాలు జరిగి చనిపోయినారు కొందరు గాయాలై మంచాల మీదకే పరిమితమై ఉన్నారు అప్పు సప్పు తెచ్చుకొని వైద్యం చేయించుకుని ఎందరో గీతన్నలు జీవనిచ్చిన లాగా జీవిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన మా గీతన్న రాతలు మారడం లేదని వారి గోస ప్రభుత్వాలకు తెలియటం లేదు వారికి ఎక్స్‌గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. ఈ 10 నెలల కాలంలో 45 మంది ప్రమాదానికి గురయ్యారు 10 మంది చనిపోయారు. ఇంతవరకు ఎవ్వరిని పరామర్శించలేదు. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు వెంటనే ఇవ్వాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని, ప్రమాధానికి గురైన వారి కుటుంబాలను కనీస మర్యాదగా పరామర్శించాలని కోర్టు డిమాండ్ చేస్తున్నాం.